నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న టీఆర్ఎస్ ప్రతినిధులు

భద్రాద్రి కొత్తగూడెం, జులై 30: ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంలో వెలసిన శ్రీసీతారామచంద్రమూర్తిని పలువురు టీఆర్ఎస్ ప్రతినిధులు శనివారం ఉదయం దర్శించుకున్నారు.

రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి , వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే రాములు నాయక్‌లతోపాటు పలువురు టీఆర్ఎస్ నేతలు భద్రాద్రి రామయ్యను సేవలో తరలించారు.

ఆలయం వద్దకు వచ్చిన ప్రజాప్రతినిధులకు ఆలయ ఈవో శివాజీ ఘన స్వాగతం పలికి పూలమాలలతో ఆహ్వానించారు. అనంతరం అర్చకులు ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ తయారు అమ్మవారి ఆలయంలో టీఆర్ఎస్ ప్రతినిధులకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.

హైదరాబాద్ ఆదివారం 31-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 295 పేజీలు:6 వెల: రూ.1/-

మంత్రి సత్యవతిని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్, జులై 30 (నేటినిజం ప్రతినిధి): మాతృవియోగంతో బాధలో ఉన్న మంత్రి సత్యవతి రాథోడ్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. మంత్రి సత్యవతి మాతృమూర్తి గుగులోత్ దస్మా పార్థివదేహం వద్ద పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుగులోత్ దస్మా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

అంతకుముందు జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలను మంత్రి ఎర్రబెల్లి ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. కాగా, ఇదే పాఠశాలలో ఐటీవల ఆహారం వికటించి పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

కేంద్ర మంత్రి సింధియాకు కేటీఆర్ సవాల్

హైదరాబాద్, జులై 30: తెలంగాణపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. పాలనలో విఫలమైన ఃఎఓంఖీజ రాష్ట్రాల్లోని బీజేపీ నాయకుల చిత్తశుద్ధిని మీరు నిజంగా మెచ్చుకోవాలని సింధియాను ఉద్దేశించి కేటీఆర్ ట్వీట్ చేశారు. వారు తెలంగాణకు వచ్చి విభజన రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా తాను ధైర్యంగా సింధియాకు సవాల్ చేస్తున్నాను. మీ సొంత రాష్ట్రం మధ్యప్రదేశ్‌లో తెలంగాణలో కంటే మెరుగైనా అభివృద్ధి జరిగి ఉంటే చూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ జనాభా.. దేశానికి 5 శాతం జీడీపీని కంట్రిబ్యూట్ చేస్తుందని కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. ప్రతి తెలంగాణ పౌరుడు ఈ దేశానికి డబుల్ ఇంజిన్‌గా దోహదపడ్డాడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం లాగే బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా కష్టడితే 75వ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఈ దేశం 10 ట్రిలియన్ల ఎకానమికి చేరుకునే అవకాశం ఉండేదన్నారు కేటీఆర్.

అన్నదాత కష్టం తెలిసిన సీఎం కేసీఆర్.. మంత్రి కొప్పుల ఈశ్వర్

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): అన్నదాత కష్టం తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్.. వారికి వెన్నుదన్నుగా నిలిచేందుకు రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఈరోజు ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లి గ్రామంలోని పొలంలో మంత్రి కొప్పుల నాగలిపట్టి దుక్కి దున్ని రైతులతో కలిసి వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనలో రైతు రాజ్యం నడుస్తుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. అన్నదాతను ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్‌తోపాటు చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వరంలాంటి ప్రాజెక్టు నిర్మాణంతో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. రైతులకు పంట పెట్టుబడి మొదలు కొని పంట చేతికి వచ్చాక కొనుగోలు చేసే వరకు ప్రభుత్వమే అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తెరాస ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

శేషు కుమార్ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సూరపనేని శేషు కుమార్ అకాల మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారు అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. తనతో ఉన్న అనుబంధాన్ని మంత్రి పువ్వాడ నెమరువేసుకున్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు..

చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ ప్రేమాల కారదనిపిథమున
నా హారియనీ పంచుకొనిన అభినాయకుడా
"మోహన లాల సుఖాదియ"
నాకిసీ యున కొలువ బడెను సంస్తారులచేన్॥

(జులై 31 మోహన్‌లాల్ సుఖాడియా జయంతి...)

-రాధశ్రీ

సెల్: 9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

పెరిగిన సాంకేతికతని అందిపుచ్చుకున్న న్యాయవ్యవస్థ-గ్రామాల్లో కూడా డిజిటల్ చెల్లింపులు-మోడీ

న్యూఢిల్లీ, జులై 30: కొన్ని సంవత్సరాల క్రితం భీమ్..యూపీఐని ప్రవేశపెట్టినప్పుడు అవి చిన్నరంగానికే పరిమితం అవుతుందని పలువురు భావించారని..కానీ నేడు గ్రామాల్లో కూడా డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. భారతదేశం 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటోందని, ఈ తరుణంలో న్యాయ వ్యవస్థ పెరిగిన సాంకేతికతను అందిపుచ్చుకోవడం అభినందనీయం అన్నారు. శనివారం విజ్ఞాన్ భవన్‌లో జరిగిన మొదటి అఖిల భారత జిల్లా న్యాయ సేవల అధికారుల సమావేశ ప్రారంభ సెషన్‌లో మోడీ మాట్లాడారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దేశంలోని న్యాయవ్యవస్థ తన పనిలో సాంకేతికతను అనుసరించే దిశలో వేగంగా ముందుకు సాగడం సంతోషంగా ఉందన్నారు.

ఈ-కోర్టుల మిషన్ కింద దేశంలో వర్చువల్ కోర్టులు ప్రారంభమవుతున్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కోర్టులు ఇప్పటివరకు 1 కోటి కంటే ఎక్కువ కేసులను విచారించాయని, హైకోర్టులు, సుప్రీంకోర్టులో సుమారు 60 లక్షల కేసులు విచారించాయని తనకు చెప్పారని తెలిపారు. కరోనా సీజన్ లో ఇది ఒక ప్రత్యామ్నాయంగా మారింది. కానీ ఇప్పుడది వ్యవస్థలో ఒక భాగంగా మారింది. మన న్యాయవ్యవస్థ ప్రాచీన భారతీయ న్యాయ విలువలకు కట్టుబడి ఉందని, అదే సమయంలో 21వ శతాబ్దపు వాస్తవాలతో సరిపోలడానికి సిద్ధంగా ఉందని ఇది రుజువని చెప్పారు.

జిల్లా న్యాయవ్యవస్థను బలోపేతం చేయాలి: జస్టిస్ ఎన్వీ రమణ

న్యూఢిల్లీ, జులై 30: జిల్లా న్యాయ స్థానాలను మరింత బలోపేతం చేయాలని జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా న్యాయ ఉద్యమాన్ని చేపట్టడంలో జిల్లా కోర్టులు చోదకాలుగా పనిచేస్తాయన్నారు. చాలా వరకు కేసుల్లో జిల్లా జుడిషియల్ అధికారులే కాంటాక్ట్‌లోకి వస్తారని, జిల్లా న్యాయస్థానాల వద్ద తమకు కలిగిన అనుభవాల ద్వారానే న్యాయవ్యవస్థపై ప్రజల్లో ప్రజాభిప్రాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన నల్సా తొలి ఆల్ ఇండియా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీస్ సమావేశంలో ఎన్వీ రమణ ఈ వ్యాఖ్యలు చేశారు. జిల్లా న్యాయవ్యవస్థను బలోపేతం చేయడం ఇప్పుడు అత్యంత అవసరమని, దేశంలో న్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో జిల్లా న్యాయస్థానాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదన్నారు.

ఈ కోర్టు మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా వర్చువల్ కోర్టులను ప్రారంభించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన కేసులను పరిష్కరించేందుకు కోర్టులు 24 గంటల పాటు పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేపట్టేందుకు అన్ని కోర్టుల్లో మౌళికసదుపాయాలను విస్తరించినట్లు ప్రధాని తెలిపారు. సమాజంలో న్యాయవ్యవస్థ అందరికీ అందుబాటులో ఉండాలని, న్యాయం కూడా అందరికీ సమానంగా అందాలన్నారు. న్యాయ వ్యవస్థ మౌళిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు గడిచిన 8 ఏళ్లలో ఎంతో పనిచేశామని మోదీ అన్నారు.

ఇది ఊహించని అభివృద్ధి : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, ఇది ఊహించని అభివృద్ధి : మంత్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ ఉద్యమ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ఊహించని అభివృద్ధి జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. నూతనంగా నిర్మించిన వనపర్తి కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, ఎస్పీ కార్యాలయాలను సింగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఉచిత శిక్షణ పొందుతున్న ఎన్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు.

కలెక్టరేట్ పరిపాలనా భవనం, ఎస్పీ కార్యాలయాలు ఇంత సౌకర్యంగా ఉంటాయనుకోలేదన్నారు. సమస్యల మీద వచ్చిన ప్రజలకు అధికారులందరూ ఒకేచోట ఉండడం ఉపయోగకరంగా ఉన్నదని స్పష్టం చేశారు. గతంలో ఒక్కో కార్యాలయం ఒక్కో చోట ఉండడం మూలంగా ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేదన్నారు. ఇప్పుడు జిల్లా స్థాయి కార్యాలయాలు, అధికారులు ఒకే చోట ప్రజలకు అందుబాటులో ఉంచడం ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుకు, తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు.

ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, జేఎన్‌టీయూ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు వనపర్తిలో ఏర్పాటు చేయడం భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎనిమిదేండ్లలో ఇంత మార్పు ఉంటుందని అస్సలు ఊహించలేదని స్పష్టం చేశారు. మన రాష్ట్రం ? మన పాలన ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుంది? ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతుంది? అన్నదానికి వనపర్తి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనమని పేర్కొన్నారు.

కోమటిరెడ్డివి మైండ్ గేమ్ రాజకీయాలు : ఎంపీ బడుగుల లింగయ్య

న్యూఢిల్లీ, జులై 30: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డివి మైండ్ గేమ్ రాజకీయాలు చేస్తున్నారని టీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మండిపడ్డారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో లింగయ్య యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు. గత రెండు, మూడు నెలల నుంచి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాడని పేర్కొన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచి.. బీజేపీతోనే అభివృద్ధి అంటూ మైండ్ గేమ్ ఆడుతున్నాడని ధ్వజమెత్తారు. కోమటిరెడ్డి ఏ పార్టీలోకి వెళ్లినా తమకు సంబంధం లేదు. కానీ తమ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు.

ఈ మూడున్నరేండ్లలో ఎన్నిసార్లు నియోజకవర్గంలో పర్యటించావు అని నిలదీశారు. ఏ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నావా? అని ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గంలో తాను, జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నామని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు కనబడకుండా పోయావని పేర్కొన్నారు. బాధ్యతగా టీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడులో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎన్నిసార్లు పిలిచినా రాజగోపాల్ రెడ్డి రాలేదని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఇచ్చే కల్యాణలక్ష్మి చెక్కులు కూడా పంపిణీ చేయలేదన్నారు. ఎక్కడెక్కడో కాంట్రాక్టు పనులు చేసుకుంటూ తిరుగుతున్నాడని లింగయ్య యాదవ్ పేర్కొన్నారు.

మునుగోడులో ఎగిరేది గులాబీ జెండానే.. మునుగోడు ప్రజలు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని లింగయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఎప్పుడు ఎన్నిక వచ్చిన టీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందన్నారు. మునుగోడులో ఎగిరిదే గులాబీ జెండానే అని తేల్చిచెప్పారు. నిన్ను గెలిపించినందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబమంతా రాజకీయాల్లో ఉండి.. వ్యాపారాల కోసం ఆ పార్టీ.. ఈ పార్టీ అని చూస్తున్నారని లింగయ్య యాదవ్ ధ్వజమెత్తారు.

టీచర్‌ను కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడిన స్కూల్ ప్రిన్సిపాల్

లక్నో, జులై 30: టీచర్‌ను కిడ్నాప్ చేసిన స్కూల్ ప్రిన్సిపాల్ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఉత్తర ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక ప్రైవేట్ స్కూల్‌లో 22 ఏళ్ల మహిళ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. అయితే స్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్‌కు ఆమెపై కన్నుపడింది. రెండు నెలల కిందట స్కూల్‌కు సంబంధించిన పని కోసం సహాయంగా ఆమెను తన వెంట తీసుకెళ్లాడు. కూల్ డ్రింక్‌లో మత్తు మందు కలిపి ఇచ్చాడు. మత్తులో ఉన్న ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిని మొబైల్ ఫోన్‌లో రికార్డు చేశాడు.

కాగా, నాటి నుంచి ఆ వీడియోను చూపించి తన వద్దకు రావాలని టీచర్‌ను అతడు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. ఆ యువతి ఈ నెల 26న ఈ విషయాన్ని తన కుటుంబానికి చెప్పింది. దీంతో ఆ వీడియోను డిలీట్ చేయాలని ఆమె తల్లిదండ్రులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను డిమాండ్ చేశారు. అయితే వారిని బెదిరించిన అతడు ఆ టీచర్‌ను కిడ్నాప్ చేశాడు. దీంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరోవైపు కేసు నమోదు చేసిన పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అయితే కిడ్నాప్ అయిన ఆ యువతి ఆచూకీ ఇంకా తెలియలేదు. కాగా, బాధిత కుటుంబాన్ని మంత్రి సురేష్ ఖన్నా కలిశారు. ఆ మహిళను వెతికి ఆమె ఆచూకీని త్వరలో కనుగొంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

ఆగస్టు 1 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, జులై 30: ఆగస్టు 1వ తేదీ నుంచి పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు ఎగ్జామ్స్ కొనసాగనున్నాయి. 55,662 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో 204 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థుల తమ హాల్‌టికెట్లను lllll.ఎబవ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని అనే వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎగ్జామ్స్ ప్రారంభం కంటే 2 రోజుల ముందు కూడా పరీక్షా ఫీజుతో పాటు ఆలస్య రుసుం రూ. 50 చెల్లించి, హాల్ టికెట్ పొందొచ్చని బోర్డు అధికారులు చెప్పారు.

పరీక్షల షెడ్యూల్ ఇదే..

ఆగస్టు 1 - ఫస్ట్ లాంగ్వేజ్
ఆగస్టు 2 - సెకండ్ లాంగ్వేజ్
ఆగస్టు 3 - థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
ఆగస్టు 4 - మ్యాథమేటిక్స్
ఆగస్టు 5 -జనరల్ సైన్స్(ఫిజికల్ సైన్స్, బయాలజీ)
ఆగస్టు 6- సోషల్ స్టడీస్
ఆగస్టు 8 - ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1
ఆగస్టు 10 - ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

ఆగస్టు 5, 6వ తేదీల్లో తరిగొండ వెంగమాంబ 205వ వర్ధంతి

తిరుపతి, జులై 30: శ్రీ వేంకటేశ్వ స్వామికి అపర భక్తురాలైన భక్త కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 205వ వర్ధంతి కార్యక్రమాలు వచ్చే నెల 5, 6వ తేదీల్లో తిరుమల, తిరుపతితోపాటు తరిగొండలో నిర్వహించేందుకు టీటీడీ బోర్డు ఏర్పాట్లు చేస్తున్నది. వెంగమాంబ జన్మస్థలమైన తరిగొండలో కొలువైన శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఆగస్టు 5వ తేదీ సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. మరుసటిరోజు సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా, తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆగస్టు 5వ తేదీన ఉదయం 9 నుంచి 10 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరిగొండ వెంగమాంబ సాహిత్యంపై సదస్సు నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా ఆగస్టు 6వ తేదీ ఉదయం 9 గంటలకు ఎంఆర్‌పల్లి సర్కిల్ వద్ద ఉన్న తరిగొండ వెంగమాంబ విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటిస్తారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 6వ తేదీ ఉదయం 11 గంటలకు తిరుమలలోని తరిగొండ వెంగమాంబ బృందావనంలో టీటీడీ ఉన్నతాధి కారులు పుష్పాంజలి సమర్పించనున్నారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోష్ఠిగానం జరుగుతుంది. తరిగొండ వెంగమాంబ క్రీ.శ 1730 లో చిత్తూరు జిల్లా వాయల్పాడు సమీపంలోని తరిగొండ గ్రామంలో కానాల మంగమాంబ, కానాల కృష్ణయామాత్యులు దంపతులకు జన్మించారు. శ్రీ వేంకటేశ్వరుని దయవల్ల కలిగిన సంతానం కావున ఈమెకు 'వెంగమాంబ' అని పేరు పెట్టారు. ఈమెకు పదేండ్ల వయసులోనే ఇంజేటి వేంకటాచలపతి అనే వ్యక్తితో బాల్య వివాహం జరిగింది. వివాహమైన కొన్నాళ్లకే భర్త వియోగం ఏర్పడింది.

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల నిర్వహణపై సీఎస్ సమీక్ష



హైదరాబాద్, జులై 30: స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల నిర్వహణపై ప్రభుత్వ ఉన్నతాధికారులతో సీఎస్ సోమేశ్ కుమార్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 8 నుంచి 22వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వజ్రోత్సవ ఉత్సవాలపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 8న ప్రారంభోత్సవ సభకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని స్పష్టం చేశారు. దేశ సమైక్యతను పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఇప్పటికే కోటి జెండాల పంపిణీకి సిద్ధంగా ఉందని సీఎస్ స్పష్టం చేశారు.

ఫర్నీచర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం.. రూ.8కోట్ల ఆస్తినష్టం..

హైదరాబాద్, జులై 30: ఫర్నీచర్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం జరిగిన ఘటన రంగారెడ్డి జిల్లా పరిధిలోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఓంకార్ నగర్‌లోని ఓ ఫర్నిచర్ షాప్‌లో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈప్రమాంలో రూ.8కోట్ల విలువైన ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. ఘటన ప్రాంతమంతా దట్టమైన పొగతో అలుముకుంది. ఫర్నీచర్ షాప్ సమీపంలో పెట్రోల్ బంక్ ఉండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

నిరుపేదలకు వరంలా సీఎంఆర్ఎఫ్.. పేదలను ఆదుకుంటున్న కేసీఆర్ : కొప్పుల

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలా మారిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శనివారం ధర్మారం మండల పరిషత్ సమావేశ మందిరంలో 70 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 21,68,500 విలు వగల సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి కొప్పుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆపద ఉన్న సమయంలో పేదలకు ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నారని, వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. పేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచిపోతారన్నారు. అనంతరం మండలంలోని గోపాల్‌రావుపేట, మేదారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి కొప్పుల భూమిపూజ, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, ఎంపీడీఓ జయాశీల, మార్కెట్ కమిటీ- చైర్మన్ బుచ్చిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రాచురి శ్రీధర్ పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకే ఐటిఐఆర్ రద్దు

- తెరాస జిల్లా నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డుకునేందుకే ఐటిఐఆర్ ను కేంద్రం రద్దు చేసిందని తెలంగాణ ఉద్యమకారుడు, తెరాస జిల్లా నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కూసుమంచి మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ కేవలం కేంద్రంతో రాజకీయంగా విభేదిస్తున్నందుకే బిజెపి పాలిత కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఐటిఐఆర్ ప్రాజెక్టును కేంద్రం రద్దు చేయడం దారుణమని, ఐటిఐఆర్ రద్దుతో తెలంగాణ యువత ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని ఆగ్రహించారు. ఇతర ప్రాజెక్టులు ఇచ్చినందుకే ఐటిఐఆర్ రద్దు చేశామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా పురోగమిస్తున్న ఐటీ రంగ ప్రగతిని అడ్డుకునేందుకు కేంద్ర సర్కార్ శతవిధాల ప్రయత్నిస్తుందని ఇది వారి నికృష్ట రాజకీయానికి నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ ప్రజలు తిప్పికొడతారని, కొట్లాడడం తెలంగాణ ప్రజలకు కొత్తేమీ కా

ఐఏయస్‌ల కొరతతో ప్రభుత్వ పాలన నత్తనడక?!

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో అమలు పరచడమనే గురుతర బాధ్యతలను ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏయస్) అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని మనకు తెలుసు. అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, నగరపాలక సంస్థలు, కార్పొరేషన్ల నిర్వహణ, మంత్రిత్వ శాఖల్లో పలు స్థాయిల్లో ఉన్నతాధికారులు, సెక్రటేరియట్ శాఖాధిపతులు, జాయింట్ సెక్రెటరీ, డిప్యూటీ సెక్రటరీ, అడిషనల్ సెక్రెటరీ, వివిధ సంస్థల డైరెక్టర్స్, చీఫ్ సెక్రటరీలు, కమీషనర్లు, ప్రిన్సిపల్ సెక్రటరీ, స్పెషల్ సెక్రెటరీ లాంటి అనేక పదవుల్లో తమ సమయం, మేధస్సు, అపార అనుభవాలను జోడించి ప్రభుత్వ పథకాలను అట్టడుగు ప్రజల ముంగిట్లోకి చేరవేసే బాధ్యతాయుత స్థానాల్లో ఐఏయస్‌ల సేవలు అనితరసాధ్యాలు, అభినందనీయాలు. ఇలాంటి అతి ప్రాముఖ్యత కలిగిన ఉద్యోగాల్లో దేశంలోనే అత్యంత కఠిన పరీక్షగా పేరొందిన యూపియస్‌సి నిర్వహించే 'ఇండియన్ సివిల్ సర్వీస్' ప్రవేశ పరీక్షల ద్వారా (డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) నియమించబడే ఐఏయస్ అధికారులు దేశాభివృద్ధికి ఎనలేని సేవలు చేస్తున్నారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మాడెల్ విధానం 'నేషనల్ స్టాండర్డ్స్ ఫర్ సివిల్ సర్వీసెస్ ట్రేయినింగ్ ఇనిస్టిట్యూట్స్ (యన్‌యస్‌సియస్‌యు)' ద్వారా ఆధునిక పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఇదే కాకుండా రాష్ట్ర సివిల్ సర్వీస్ కాడర్ నుంచి కూడా పరిమిత సంఖ్యలో ఐఏయస్‌లుగా పదోన్నతులు పొందడం జరుగుతోంది.

ఐఏయస్‌ల ముఖ్య విధులు:

ఐఏయస్ అధికారుల ముఖ్య విధుల్లో రెవెన్యూ వసూళ్లు, రెవిన్యూ కోర్టుల నిర్వహణ, శాంతి భద్రతల నిర్వహణ, ఎక్సిక్యూటివ్ మెజిస్ట్రేట్ విధులు, చీఫ్ డెవలప్‌మెంట్ అధికారులుగా విధులు, ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణ, ప్రజానిధుల ఖర్చుపై పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌లో పలు మంత్రిత్వ శాఖల్లో పాలసీల రూపకల్పనతో పాటు అమలు విధివిధానాలు రూపొందించడం లాంటి పలు భాద్యతాయుత విధులను నిర్వహిస్తూ దేశాభివృద్ధికి కీలకంగా మారడం చూస్తున్నాం.

దేశవ్యాప్తంగా ఐఏయస్‌ల కొరత:

దేశవ్యాప్తంగా మార్చి 2022లో 22 శాతం ఐఏయస్ అధికారుల కొరత ఉందని కేంద్ర ప్రభుత్వం ధ్రువీకరించడం మనకు విధితమే. జె అండ్ కెలో 57 శాతం, త్రిపురలో 40 శాతం, నాగాలాండ్‌లో 37 శాతం, కేరళలో 32 శాతం, ఝార్ఖండ్‌లో 31 శాతం ఐఏయస్‌ల ఖాళీలు ఉన్నట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా 6,789 ఐఏయస్ ఉద్యోగాలు ఉండగా, ప్రస్తుతం 5,317 మంది మాత్రమే పని చేస్తున్నారు. మె?త్తం 6,789 పోస్టుల్లో 4,712 మంది యూపియస్‌సి ద్వారా నేరుగా నియమించబడగా, మిగిలిన 2,077 మంది రాష్ట్ర సివిల్ సర్వీస్ కాడర్ నుంచి పదోన్నతులతో (కన్ఫర్డ్ ఐఏయస్) మించబడతారు. ప్రస్తుతం పని చేస్తున్న 5,317 మందిలో 3,862 మంది యూపియస్‌సి ద్వారా, 1,455 మంది రాష్ట్ర సివిల్ సర్వీస్ కేడర్ నుంచి ఉన్నారు. దేశంలోని ఐఏయస్ పోస్టులు ఖాళీలు ఉండడంతో దేశ సుస్థిరాభివృద్ధికి, పథకాల అమలుకు తీవ్ర విఘాతంగా వర్ణించబడుతోంది. దాదాపు అధిక శాతం ఐఏయస్ అధికారులకు సనీసం ఒక్కటైనా అదనపు శాఖల బాధ్యతలు ఇవ్వడంతో వీరిపై తీవ్ర ఒత్తిడి, క్రియాశీలత తగ్గుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక ఆధారంగా 2012 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా 180 మంది ఐఏయస్ అధికారులను నియమిస్తూ వస్తున్నప్పటికీ ఖాళీలు ఉండడం జరుగుతోంది. 2016 నుంచి 2020 వరకు 898 మంది ఐఏయస్‌లను నియమించినట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. దేశంలోనే అత్యధికంగా యూపీలో 387 మంది, యంపీలో 258, అగ్‌ముట్(అరుణాచల్, గోవా, మిజోరామ్, యూటీలు)లో 235, మహారాష్ట్రలో 232 మంది ఐఏయస్ డైరెక్ట్ రిక్రూటీలు సేవలు అందిస్తున్నారు. యూపీలో 652 ఐఏయస్ పోస్టుల్లో 560 మంది (560/652) మాత్రమే పని చేస్తున్నారు. అదే విధంగా బీహార్‌లో 226/359, వెస్ట్ బెంగాల్‌లో 299/378, తమిళనాడులో 323/376, కేరళలో 148/231, మహారాష్ట్రలో 341/415, కర్నాటకలో 272/314, రాజస్థాన్‌లో 261/313, గుజరాత్‌లో 261/313, పంజాబ్‌లో 193/231, ఓడిసాలో 185/248, అగ్‌ముట్‌లో 328/403, అస్సాం-మేఘాలయల్లో 193/263 ఐఏయస్ అధికారులు మాత్రమే సేవలు అందిస్తున్నట్లు తేలింది.

తెలుగు రాష్ట్రాల్లో ఐఏయస్‌ల కొరత:

తెలంగాణ రాష్ట్రంలో 208 ఐఏయస్ పోస్టులు, 119 ఐపియస్‌ల్లో పోస్టులు మాత్రమే మంజూరు అయినాయని, జిల్లాల సంఖ్యను 10 నుంచి 33కు పెంచడంతో వాటి సంఖ్యను భారీగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. నేడు దాదాపు 164 మంది ఐఏయస్‌లు పని చేస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 239 ఐఏయస్ పోస్టులు ఉండగా, 194 మాత్రమే పని చేస్తున్నట్లు గత వివరాలు తెలుపుతున్నాయి.

చట్ట సభలు చేసిన చట్టాలను ప్రజల చెంతకు చేర్చడం, క్షేత్ర స్థాయిలో అమలు పరిచడమనే గురుతర బాధ్యతలను నిర్వహించడానికి ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా ఐఏయస్ అధికారులు నిస్వార్థ, నిరంతర, నిబద్ధతగా అమూల్య సేవలను అందిస్తున్నారు. దేశ ప్రగతికి కేంద్ర బింధువులుగా నిలుస్తున్న ఐఏయస్‌ల కొరత ప్రగతి నిరోధకంగా మారుతోందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కొద్ది మంది ఐఏయస్‌లు స్వార్థపూరితంగా, అవినీతిమయ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడంతో పాటు ప్రజలకు హాని చేస్తున్నారనే వాదనలు కూడా పొడచూపడం దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా నిలుస్తున్నది. దేశవ్యాప్తంగా విశిష్ట సేవలు అందిస్తున్న ఐఏయస్ అధికారులు సన్మార్గంలో, బడుగుల పక్షపాతులుగా చట్టబద్ధంగా విధులు నిర్వహించాలని కోరుతూ, వారి ఖాళీలను సత్వరమే నింపడం ద్వారా ప్రగతి రథం వేగంగా పరుగిడే ప్రయత్నాలు చేయాలని సామాన్యపు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డికి సన్మానం

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ములుగు వారు వారి అధికార భవనం ములుగు లో వారి ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు అనంతరం, అనురాగ్ హెల్పింగ్ సొసైటి ప్రెసిడెంట్ మరియు ,ది జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి గారు చేస్తూన్న సమాజ సేవ, అనాధలకు,వృద్ధులకు, దివ్యాంగులకు, మహిళలకు అండగా ఉంటూ సొంత కర్చులతో గత 30 సంవత్సరములు వారు చేస్తున్న సేవలను గుర్తించి వారిని ఉత్తమ సంఘ సేవకురాలుగా ఘనంగా సన్మానించారు , మరో సంఘ సేవకురాలల సబ్ రిజిస్ట్రేషటర్ తస్లీమా గారిని కూడా. సన్మానించారు, విశ్రాంత ఉద్యోగ సంఘం బాద్యయులు దామోదర్ రెడ్డి, సారయ్య, విజయలక్ష్మి, కిష్టదాస్, తదితర నాయకుల చేతుల మీదుగా సన్మానించారు, మిగతా నాయకులు పాల్గొన్నారు,

ములుగు జిల్లా దాతల సహకారం మరువలేనిది

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరుద బాధితులకు నిత్యవసర సరుకులు బియ్యం పప్పు నూనె ఇతర వస్తువులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు

ఈ రోజు మంగపేట మండలం లోని అకిన పెల్లి మల్లారం,పిన పాక మండలం లోని టీ కొత్త గూడెం గ్రామాలకు చెందిన 500కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఒక్కో కుటుంబానికి 15కేజీ ల బియ్యం 2కేజీల పప్పు 2కేజీల నూనె,దుప్పట్లు తో పాటు ఇతర వస్తువులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలే కురిసిన భారీ వర్షాల వల్ల గోదావరి వరుద ఉద్భృతి వలన ముంపుకు గురైన బాధితులకు అండగా నిలుస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మనం ఎంత సంపాదించాం అనేది ముఖ్యం ఎంత మంది పేద ప్రజలకు సాయం చేశాం అనేది ముఖ్యం అని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ధైర్యాన్ని నింపుతూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటు రాష్ట్ర నలుమూలల నుండి సాయం చెయ్యడానికి ముందుకు వస్తున్న స్వచంద సంస్థలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలని ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని సీతక్క గారు అన్నారు

ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ బృందం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య జాతీయ మిర్చి టాస్క్ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సంబశివరెడ్డి మండల అధ్యక్షుడు జైరాంరెడ్డి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ది నర్సింహారావు బ్లాక్ ఉపాధ్యక్షుడు ధూళిపాళ్ల బాలక్రిష్ణ మండల ఉపాధ్యక్షుడు తూడి భగవాన్ రెడ్డి ప్రధాన కార్యదర్సులు అయ్యోరి యన్నయ్య గ్రామ కమిటీ మైనొద్దిన్

లక్కీ వెంకన్న కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లు బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ సీనియర్ నాయకులు చెట్టుపల్లి సున్నం ఆనంద్ నాసిరెడ్డి నాగిరెడ్డి వెంకటేశ్వర్లు మెడిపల్లి వెంకటేశ్వర్లు వీర్ల రఘు.

నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

అమరావతి, జులై 30: ఏపీలోని బాపట్ల జిల్లా ఇంకూరి మండలం సూదివారి పాలెంలో విషాదం చోటు చేసుకుంది. ఇద్దరు చిన్నారులు నీటికుంటలో స్నానానికి వెళ్లి మృత్యువాత పడ్డారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, పోలీసులు వివరాలు ప్రకారం.. సూదివారిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన పాలపర్తి శివరాజు (9) , పాలపర్తి ప్రతాప్(7) ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు.రోజు మాదిరిగానే పాఠశాలకు వెళ్లి వచ్చి ఆడుకునేందుకు నాగండ్ల రోడ్డు వైపు ఉన్న నీటి కుంటను చూసి ఈత కొట్టడానికి అందులో దిగారు. దీంతో కుంట లోతుగా ఉండడంతో ఇద్దరు నీటమునిగిపోయారు. అటుగా వెళుతున్న వారు గమనించి ఇరువురిని బయటకు తీసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను చీరాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తడోబా అభయారణ్యం ఆతిథ్యంలో జాతీయ, ప్రపంచ పులుల దినోత్సవం!

న్యూఢిల్లీ, జులై 30: మహారాష్ట్రలోని చంద్రాపూర్ ఫారెస్ట్ అకాడమీలో జరిగిన 2022వ సంవత్సరపు ప్రపంచ, జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమానికి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, సహాయమంత్రి అశ్వినీ కుమార్ చౌబే హాజరయ్యారు.

పలువురు ప్రముఖులతో కలసి కార్యక్రమానికి హాజరైన మంత్రులు, అనంతరం తడోబా అంధారి పులుల అభయారణ్యం (టి.ఎ.టి.ఆర్.) సందర్శించారు. విభిన్నమైన, సుందరమైన అక్కడి ప్రకృతి దృశ్యాలను, జంతు, వృక్షజాతుల ప్రత్యేకతను, ప్రశంసించారు. అటవీశాఖ సిబ్బందితో, అభయారణ్యం యాజమాన్యం ప్రతినిధులతో ముచ్చటించారు. పులుల రక్షణకు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్గించే లక్ష్యంతో అంతర్జాతీయ పులుల దినోత్సవం (చఎనిబివతీనిజీబితినీనిజీశ్రీతిణవతీఆజీఎ) ప్రతి సంవత్సరం జూలై 29వ తేదీన నిర్వహిస్తూ వస్తున్నారు.

ఇందుకు భారతదేశంలో ప్రధాన కార్యక్రమాన్ని చచంద్రాపూర్, చతడోబా అంధారీ పులుల అభయారణ్యం ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ హాజరయ్యారు. ఏఖఎఃబివినితిజీ, ఏఓఎఃబివినితిజీ జూతిఇ. బిలితిబిబివతీ. ఇ నీఎ/ంబీఎఆశ్రీలీఖీబజ

తడోబా అంధారీ అభయారణ్యంలో పెద్దసంఖ్యలో పులుల జనాభా కేంద్రీకృతమై ఉంది. స్థానికంగా ప్రజలు కూడా ఆ పరిసర ప్రాంతాల్లోనే నివాసం ఉంటున్నారు. పులుల అభయారణ్యంలో పులుల రక్షణకు సిబ్బంది ఎంతో అంకితభావంతో చేపడుతున్న కార్యక్రమాలను కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ అభినందించారు. ప్రత్యేకించి మొబైల్ అప్లికేషన్ ఆధారంగా ఎం.ఎస్.ట్రైబ్స్ పేరిట అధునాతన (స్మార్ట్) పద్ధతుల్లో చేపడుతున్న గస్తీ ప్రక్రియను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్థానిక ప్రజలకు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్న పర్యావరణ ఆధారిత నమూనా కార్యక్రమాలను కూడా ఆయన ప్రశంసించారు.

చంద్రాపూర్ ఫారెస్ట్ అకాడమీ ఆవరణలో కూడా ప్రపంచ పులుల దినోత్సవం జరిగింది. పులుల ప్రత్యేక రక్షణ దళం, మహారాష్ట్ర, కేరళ అటవీశాఖల పులుల అభయారణ్యాల బలగాలు సమర్పించిన కవాతు వందనాన్ని కేంద్రమంత్రి ఈ సందర్భంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ, పులుల అభయారణ్యాలను పరిరక్షిస్తున్న దేశాలన్నింటికీ అభినందనలు తెలిపారు. ప్రపంచ పులుల జనాభాలో 70శాతానికి సంరక్షణ కల్పించడంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పిన భారతదేశానికి ప్రత్యేక ప్రశంసలు అందించాల్సి ఉందన్నారు. పులుల సంరక్షణలో భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు తన చిత్తశుద్ధిని ప్రదర్శిస్తూ వస్తోందని, 1973లో దేశవ్యాప్తంగా 9 అభయారణ్యాలు ఉండగా, వాటి సంఖ్య ఇప్పుడు 52కు పెరిగిందని అన్నారు. తాజాగా, రాజస్థాన్ రాష్ట్రంలోని రామ్‌గఢ్ విష్ధారీలో అభయారణ్యం నెలకొల్పినట్టు చెప్పారు.

పులుల అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమంకోసం కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అక్కడి స్థానికుల జీవనోపాధికోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. పులుల అభయారణ్యాల పరిధిలో, పరిసరాల్లో నివసించే సంక్షేమం లక్ష్యంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ జన్ వన్ వికాస్ యోజన పేరిట ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. ఈ పద్ధతిని ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించవచ్చని ఆయన సూచించారు. వన్య ప్రాణి సంరక్షణ పథకాల అమలులో ఎలాంటి అలసత్వానికి తావీయకుండా చూసేందుకు నాలుగేళ్లకు ఒకసారి వన్యజీవుల సంరక్షణ నిపుణుల ప్రమేయంతో నిష్పాక్షికమైన, స్వతంత్ర ప్రాతిపదికన మధింపు ప్రక్రియను చేపడుతున్నట్టు చెప్పారు. అఖిలభారత స్థాయిలో పులుల సంఖ్యపై అంచనా ప్రక్రియను నాలుగేళ్లకు ఒకసారి చేపడుతున్నారని, ప్రస్తుతం ఈ కార్యక్రమాన్ని ఐదవ సారి నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి చెప్పారు. 2018లో జరిగిన విభిన్నమైన ఈ కార్యక్రమం గిన్నెస్ ప్రపంచ రికార్డుల్లో నమోదైందని అన్నారు. పులుల అభయారణ్య ప్రాంతాల్లో పర్యాటక కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సందర్శకులకు గరిష్టస్థాయిలో సంతృప్తిని, స్థానిక ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాన్ని కలిగించే రీతిలో పర్యాటక కార్యకలాపాలను ప్రోత్సహించాలన్నారు. 1952లో అంతరించిన పోయిన చిరుతపులుల జాతి సంరక్షణకు భారతదేశం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని, ప్రస్తుతం ఈ కార్యక్రమం ఎంతో ముందంజలో కొనసాగుతోందని కేంద్రమంత్రి అన్నారు. ఇందుకు సంబంధించి నమిబియా ప్రభుత్వంతో ద్వైపాక్షిక ఒప్పందం ఇప్పటికే కుదిరిందని, దక్షిణాఫ్రికాతో అవగాహనా ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అన్నారు. పులుల సంరక్షణలో దేశాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రభాగాన నిలిపేందుకు కృషిచేసిన క్షేత్రస్థాయి సిబ్బందికి కేంద్రమంత్రి అభినందనలు తెలిపారు.

కేంద్ర పర్యావరణ, అటవీశాఖ సహాయమంత్రి అశ్వినీ కుమార్ చౌబే మాట్లాడుతూ, పులి అంటే బలానికి ప్రతీక అని, జీవవైవిధ్యం, అటవీ సంపద, నీరు, వాతావరణ భద్రతను కాపాడటంలో పులి కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. పులుల సంరక్షణలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రభాగాన ఉండటం మనకు గర్వకారణమన్నారు. పులుల సంకరక్షణలో కాంబోడియా, చైనా, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మయన్మార్, రష్యా వంటి దేశాలతో పరస్పర సహకారంతో భారతదేశం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తులో మానవుడు, జంతువులు, ప్రకృతి కలసి మనుగడ సాగించడంపై మనం ఆలోచించాలన్నారు.

జాతీయ పులుల దినోత్సవంలో భాగంగా, పులుల సంరక్షణలో ముందుండి విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని లక్ష రూపాయల విలువైన జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (ఎన్.టి.సి.ఎ.) వార్షిక అవార్డులతో సత్కరించారు. ఇద్దరు అటవీ అధికారులకు, ఫారెస్ట్ గార్డులకు, ఇద్దరు వాచర్లకు/రక్షణ సహాయకులకు/టైగర్ ట్రాకర్స్‌కు మంత్రి ఈ అవార్డులను అందజేశారు. పులుల సంరక్షణలో అసాధారణమైన పనితీరును ప్రదర్శించినందుకు గుర్తింపుగా ఈ అవార్డులను వారికి ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పులుల అభయారణ్యాల ఫీల్డ్ డైరెక్టర్లు, మహారాష్ట్రకు చెందిన సీనియర్ అటవీ అధికారులు, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల పులుల సంరక్షణ ప్రత్యేక దళాలు పాల్గొన్నాయి.

ప్రపంచ పులుల దినోత్సవం నిర్వహించుకోవాలన్న నిర్ణయాన్ని 2010వ సంవత్సరం జూలై నెల 29వ తేదీన పీటర్స్‌బర్గ్‌లో తీసుకున్నారు. పులుల సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేలా ప్రపంచవ్యాప్తంగా పులుల జనాభా ఎక్కువగా ఉన్న దేశాలను ఒక్కతాటిపై తెచ్చే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజునుంచి ప్రతి ఏడాది జూలై 29వ తేదీన ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు.

ఆయుర్వేద కళాశాలల్లో పరిశోధన విభాగాలు

న్యూఢిల్లీ, జులై 30: నాణ్యమైన వైద్య విద్యను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చేసి దేశ ప్రజలకు అవసరమైన సంఖ్యలో తగిన నైపుణ్యం గల వైద్య నిపుణుల సేవలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ యాక్ట్, 2020 ప్రకారం నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (ఐఆయూఓ) కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆయుర్వేద వైద్య వ్యవస్థతో సహా అన్ని భారతీయ వైద్య విధానాలకు చెందిన వైద్య నిపుణులు తమ రంగాల్లో తాజా అంశాలపై పరిశోధన చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడానికి అవసరమైన సహాయ సహకారాలను కమిషన్ అందిస్తుంది. నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ పరిధిలో స్వయం ప్రతిపత్తి గల సంస్థగా పనిచేసే బోర్డ్ ఆఫ్ ఆయుర్వేద భాతదేశంలో అన్ని వైద్య సంస్థల్లో విద్యా ప్రమాణాలు, సిబ్బంది, మౌలిక సదుపాయాలు, విద్యా నాణ్యతలను నిర్ధారిస్తుంది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్వస్థవృత్తా మరియు యోగా కింద మూడవ (ఫైనల్) ప్రొఫెషనల్ బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసిన్ అండ్ సర్జరీ ప్రోగ్రామ్‌కు సంబంధించి పరిశోధనా విధానం, వైద్య సమాచార విశ్లేషణ అంశాలపై అధ్యయనం నిర్వహించే సదుపాయం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గుర్తింపు పొందిన ఆయుర్వేద సంస్థ/కళాశాల పైన పేర్కొన్న నిబంధనలకు కట్టుబడి ఉండాలి. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 453 ఆయుర్వేద కళాశాలల్లో 140 కళాశాలలు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తున్నాయి. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించడానికి సెంట్రల్ రీసెర్చ్ లాబొరేటరీ మరియు పరిశోధనలు చేసేందుకు అవసరమైన జంతువుల శాల కలిగి ఉండాలి.జంతువుల శాలను సంస్థ సొంతంగా కలిగి ఉండాలి లేదా ఇతరుల సహకారంతో నిర్వహించాలి.

నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ యాక్ట్, 2020 ప్రకారం నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (అండర్ గ్రాడ్యుయేట్ ఆయుర్వేద విద్య కోసం కనీస ప్రమాణాలు) -2022 నిబంధనలను నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ రూపొందించింది. ఈ నిబంధనల ప్రకారం ఆయుర్వేద కళాశాల అండర్ గ్రాడ్యుయేట్ ఆయుర్వేద విద్య కోసం నిర్దేశించిన కనీస ప్రమాణాలను అమలు చేయాల్సి ఉంటుంది. ఆయుర్వేద గ్రాడ్యుయేట్‌లకు అష్టాంగ ఆయుర్వేదం గురించిన లోతైన అవగాహనతో పాటు ఆయుర్వేద రంగంలో సమకాలీన పురోగతి, ఆరోగ్య సంరక్షణ సేవ కోసం సమర్థవంతమైన వైద్యులు మరియు సర్జన్లుగా విస్తృతమైన ఆచరణాత్మక శిక్షణతో పాటు శాస్త్రం మరియు సాంకేతికత. ఆధునిక శాస్త్రీయ మరియు సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అనుభవం కూడా ఉండాలి.

మెడికల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీపై 1వ వృత్తిపరమైన కోర్సులో నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ మూడు వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చింది. 2021-22 అకడమిక్ సెషన్ నుంచి 1వ వృత్తిపరమైన కోర్సుల కోసం కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అఃఓఇ)ని ప్రవేశపెట్టింది, ఇందులో అన్ని అడ్వాన్స్ టీచింగ్,శిక్షణతో పాటు ఇతర పద్ధతులు చేర్చబడ్డాయి.

ఇండియన్ మెడిసిన్ సెంట్రల్ కౌన్సిల్ (అండర్-గ్రాడ్యుయేట్ ఆయుర్వేద కళాశాలలు మరియు అటాచ్డ్ హాస్పిటల్‌లకు కనీస ప్రమాణాల అవసరాలు) నిబంధనలు, 2016 అమలులో ఉన్నాయి. ఆయుర్వేద కళాశాలల్లోని టీచింగ్ ఫార్మసీ మరియు క్వాలిటీ టెస్టింగ్ లాబొరేటరీ అవసరాల కోసం నిబంధనలు ఉన్నాయి . చూర్ణం, వట్టి , గుగ్గులు, అవస -అరిష్ట, స్నేహ కల్ప, క్షార మరియు లవణం, అవలేహ, కుపిపక్వ రసాయన వంటి వివిధ రకాల ఆయుర్వేద ఔషధాల తయారీకి అవసరమైన సరైన శిక్షణ సౌకర్యాలతో ఫార్మసీ బోధన, ఔషధ గుర్తింపు. ఔషధ నాణ్యత పరిశీలన కోసం కూడా లాబొరేటరీ ఉపయోగించబడుతుంది.

ఔట్-పేషెంట్ మరియు ఇన్-పేషెంట్ డిపార్ట్‌మెంట్ నుండి రిఫర్ చేయబడిన రోగులపై రొటీన్, పాథాలజీ, బయోకెమికల్ మరియు హెమటోలాజికల్ ఇన్వెస్టిగేషన్ మరియు ఆయుర్వేద రోగనిర్ధారణ పద్ధతులను నిర్వహించడానికి నిర్దిష్ట మౌలిక సదుపాయాలు మరియు మానవశక్తితో ఆసుపత్రి కాంప్లెక్స్‌లో క్లినికల్ డయాగ్నసిస్ మరియు పరిశోధనల కోసం క్లినికల్ లాబరేటరీ సదుపాయం ఆస్పత్రి కలిగి ఉండాలన్న నిబంధన కూడా ఉంది.

ప్రాసెస్ చేసిన ఆహార పదర్థాల ఎగుమతులకు డిజిటల్ వేదిక 'సంపద'

న్యూఢిల్లీ, జులై 30: వ్యవసాయ క్షేత్రం నుండి రిటైల్ దుకాణాల వరకు సమర్థమంతమైన సరఫరా గొలుసు నిర్వహణతో.. మేటి ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు సమగ్ర ప్యాకేజీగా ముందుకు తీసుకుతెచ్చిన 'ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన (పీఎంకేఎస్‌వై)' పథకాన్ని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. ఇది దేశంలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగ వృద్ధికి ఊతం అందించడమే కాకుండా రైతులకు మెరుగైన రాబడిని అందించడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, వ్యవసాయ ఉత్పత్తుల వృథా తగ్గించడం, ప్రాసెసింగ్ స్థాయిని పెంచడం, ప్రాసెస్ చేసిన ఆహారాల ఎగుమతిని మెరుగుపరచడంలో కూడా ఇది ఎంతగానో సహాయపడుతుంది. సంపద అనేది ఒక డిజిటల్ ప్లాట్‌ఫారమ్, దీని ద్వారా పీఎంకేఎ

మా మధ్య ఎలాంటి విభేదాల్లేవ్- మంత్రి జయరాం

అమరావతి, జులై 30: కర్నూలు బ్రదర్స్ గూమ్మనూర్ జయరాం ఫ్యామిలీ, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఫ్యామిలీ అని మంత్రి జైరాం, ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. తమ మధ్య ఏదో ఉన్నట్లు సూచించడానికి కొన్ని చానళు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూక ఇంచార్జ్ నారాయణస్వామి, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఆదోని వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ వీరేష్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాష్ట్ర గవర్నర్ హద్దు మీరి వ్యవహరించారు : ఉద్ధవ్ ఠాక్రే

ముంబై , జులై 30: మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోశ్యారీ వ్యాఖ్యలపై శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మండిపడ్డారు. మరాఠీలను అవమానిస్తూ గవర్నర్ హద్దు మీరి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. గవర్నర్ పదవిలో ఉన్న వారిని తాను అవమానించాలని కోరుకోవడం లేదని..ఆ పదవికి తాను గౌరవమిస్తానని అయితే భగత్ సింగ్ కోశ్యారీ మరాఠీలను అవమానించడంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతోందని ఠాక్రే పేర్కొన్నారు. రాష్ట్రపతి సందేశాన్ని ప్రజలకు గవర్నర్ చేరవేస్తారని, అలాంటి గవర్నర్ తప్పు చేస్తే ఆయనపై ఎవరు చర్య తీసుకోవాలని ప్రశ్నించారు.

కోశ్యారీ మరాఠీలను వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని అన్నారు. గత రెండున్నర ఏండ్లుగా మహారాష్ట్ర గవర్నర్‌గా కోశ్యారీ రాష్ట్రంలో అన్నీ అనుభవించారని, మహారాష్ట్ర వంటకాలను ఆరగించారని, అలాంటి వ్యక్తి ఇప్పుడు కొల్హాపురి చెప్పును చూడాల్సిన సమయం ఆసన్నమైందని ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా, గుజరాతీలు, రాజస్థానీలను వెళ్లగొడితే ముంబై, థానేలకు డబ్బు దొరకదని కోశ్యారీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆర్థిక రాజధానిగా వెలుగొందిన ముంబై ఆ ఖ్యాతిని కోల్పోతుందని వ్యాఖ్యానించారు. కోశ్యారి వ్యాఖ్యలపై సేన నేతలు భగ్గుమన్నారు.

మరాఠీలను అవమానించేలా కోశ్యారీ చేసిన వ్యాఖ్యలను శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఖండించారు. కోశ్యారీ తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆయనను గవర్నర్ పదవి నుంచి తొలగించాలని మరో సేన ఎంపీ ప్రియాంక చతుర్వేది డిమాండ్ చేశారు. ఇక మహారాష్ట్ర అభివృద్ధిలో గుజరాతీలు, రాజస్థానీల పాత్ర గురించి మాత్రమే తాను ప్రస్తావించానని, మరాఠీలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కోశ్యారీ తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం.. పెద్దపల్లి డీసీపీ

కరీంనగర్ , జులై 30: (నేటినిజం ప్రతినిధి): రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణం పోస్తుందని పెద్దపల్లి డీసీపీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా పోలీసులు రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలసి డీసీపీ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ? ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలతో పాటు శస్త్ర చికిత్సల సమయంలో రక్తం లేక ఎందరో ఇబ్బందులు పడుతుంటారని వారి ఇబ్బందులను తొలగించేందుకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాన శిబిరంలో యువకులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, గోదావరిఖని ఏసీపీలు సారంగపాణి, గిరి ప్రసాద్, సిఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, సతీష్, ఎస్సైలు మహేందర్, రవీందర్, మౌనిక, సహదేవ్ సింగ్, శివాని, లక్ష్మణ్, రాజ వర్ధన్, ఉపేందర్, వెంకటకృష్ణ, రవి ప్రసాద్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల కవితా సంకలనానికి
కవితలకు ఆహ్వానం
విశ్వసాహితీ మరియు అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ సంయుక్తంగా
75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవం
పండుగ సందర్భంగా ప్రచురించదలచిన
బాలల కవితా సంకలనానికి
10-15 సం॥ వయసు బాల బాలికలనుండి
కవితలకు ఆహ్వానం
★ కవిత 10-15 లైన్లకు మించరాదు
★ పేరు, క్లాస్, ఫోన్ నంబర్ మొదలైన వివరాలు
★ 9618895543 వాట్సాప్ నంబరుకు పంపవలెను.
ఆఖరు తేది: 25-7-2022
ఆగష్టు రెండవ వారంలో ఈ కవితా సంకలనం ఆవిష్కరణ జరుగుతుంది
బాల కవులకు సర్టిఫికెట్, కవితల పుస్తకం ప్రదానం చేయడం జరుగుతుంది.
అధ్యక్షులు-కార్యవర్గ సభ్యులు
విశ్వసాహితి మరియు ఎ.బి.బి.యస్.యస్.
సాహితీ సాంస్కృతిక సంస్థలు

మహోజ్వలం- విద్యుత్ మహోత్సవం

విజయనగరం, జులై 30: ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యుత్తు శాఖ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఉజ్వల భారత్.. ఉజ్వల భవిష్యత్తు వేడుకలు మహోజ్వలంగా జరిగాయి. విద్యుత్ వినియోగంపై అవగాహన పెంచుతూ? భవిష్యత్తుపై బాధ్యతను తెలియజేస్తూ స్ఫూర్తిదాయకంగా సాగాయి. వినియోగదారులను ఆలోచింప జేసేలా? ఆకట్టుకునేలా నిర్వహించిన వివిధ ప్రదర్శనలు విశేషంగా నిలిచాయి. భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే వివిధ రకాల విద్యుత్తు ఉపకరణాలను వివిధ సంస్థలు ప్రదర్శనలో ఉంచాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్తు ఉత్సవాలు.. ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. విజ్ఞానాత్మకంగా సాగాయి.

కార్యక్రమ నికి అతిథులుగా విచ్చేసిన జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, నోడల్ అధికారి పి. ఆనంద్ బాబు తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చారు. విద్యుత్తు వినియోగంలో అందరూ ఆచితూచి వ్యవహరించాలి.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని పేర్కొన్నారు.

విద్యుత్తు ఉత్పత్తికి.. వినియోగానికి మధ్య అంతరాన్ని తగ్గించాలి : జడ్పీ ఛైర్మన్

దేశంలోని వివిధ రంగాల ప్రగతిని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో కేంద్రం ఆజాది కా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తోందని.. దానిలో భాగంగానే మనందరం ఈ రోజు విద్యుత్ ఉత్సవాలను జరుపుకుంటున్నామని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు గుర్తు చేశారు. 2047 నాటికి దేశంలో సంపూర్ణ విద్యుత్తు సరఫరా అందుబాటులో ఉంచాలంటే విద్యుత్తు ఉత్పత్తికి.. వినియోగానికి మధ్య అంతరం తగ్గించాలని పేర్కొన్నారు. గృహ వినియోగానికి ఏ మేరకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామో? పారిశ్రామిక అవసరాలకు కూడా అంతే మోతాదులో సరఫరా చేయగలిగే స్థితికి చేరుకోవాలన్నారు. రాబోయే 25 సంవత్సరాల్లో 100 శాతం విద్యుదీకరణ.. ఉత్పత్తి దిశగా చేరుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునురుత్పాదక విద్యుత్తు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉజ్వల భారత్.. ఉజ్వల భవిష్యత్తు లక్ష్యాలను చేరుకునేందుకు విద్యుత్తు శాఖ అధికారులు, వినియోగదారులు బాధ్యతాయుతమైన కృషి చేయాల్సి ఉందని జడ్పీ ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రజా అవసరాలను తీరుస్తూ.. ఆర్థిక ప్రగతి సాధించే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేస్తూ ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఉద్ఘాటించారు.

ప్రజలందరూ సౌర విద్యుత్ వినియోగం వైపు మళ్లాలి : జిల్లా కలెక్టర్

దేశంలో రోజురోజుకీ సహజ వనరుల సంఖ్య తగ్గిపోతున్న తరుణంలో అందరూ బాధ్యతగా విద్యుత్తును వినియోగించాలని, అందరూ సౌర విద్యుత్తు వైపు మళ్లాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాల్లో విద్యుత్తు ఉత్సవాలను నిర్వహించుకున్నామని తెలిపారు. ఉత్సవాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ విద్యుత్తును చాలా పొదుపుగా వినియోగించాలని సూచించారు. బయోగ్యాస్, సౌర విద్యుత్తు వినియోగానికి ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని హితవు పలికారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు గురవుతూ అందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్న విద్యుత్తు ఉద్యోగుల శ్రమను, కృషిని మనందరం గుర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

విద్యుత్తు వినియోగంపై పరిమితి ఉండాలి : విజయనగరం ఎమ్మెల్యే

బిజిలీ ఉత్సవాల ఉద్దేశాన్ని నెరవేర్చాలంటే విద్యుత్తు వినియోగంపై పరిమితి ఉండాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమని విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. విద్యుత్ అనేది పంచభూతాల్లో ఒక్కటికిగా ఈ రోజు మానవాళి అవసరాలను తీరుస్తోందని గుర్తు చేశారు. కాబట్టి విద్యుత్తును పరిమితింగా వినియోగించాలని, వృథా చేయరాదని సూచించారు. 2047 నాటికి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రస్తుతం మనందరం ఎంతో బాధ్యతగా మెలగాలని హితవు పలికారు. విద్యుత్తు ఉద్యోగుల, సిబ్బంది కృషి అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం నోడల్ అధికారి పి.ఆనంద్ బాబు, విజయనగరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవటం ద్వారా ఉజ్వల భారత్? ఉజ్వల భవిష్యత్తు కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉజ్వల భారత్.. ఉజ్వల భవిష్యత్తు వేడుకల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియం వెలుపల వివిధ విద్యుత్తు ఉపకరణాల తయారీ కంపెనీలు ఉపకరణాలను ప్రదర్శనలో ఉంచాయి. ఎలక్ట్రికల్ వాహనాలు, సోలార్ పంపు సెట్టు, ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ సైకిళ్లు, వ్యవసాయ మోటార్లు, ఇన్వెర్టర్లు, సోలార్ దీపాలు తదితర పరికరాలను ఆహుతులు ఆశక్తిగా తిలకించారు. స్వాతంత్ర్య సమరయోధులు జీవిత విశేషాలను తెలుపుతూ సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు జడ్పీ ఛైర్మన్, కలెక్టర్, విజయనగరం ఎమ్మెల్యే తదితరులు ప్రదర్శనలను తిలకించారు.

తెలుగు వైభవాన్ని, సోలార్ విద్యుత్తు ఆవశ్యకతను, విద్యుత్తు వినియోగాన్ని తెలుపుతూ నిర్వహించిన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. గృహ విద్యుత్తు వినియోగంపై వాసుదేవ రావు బృందం నాటిక ప్రదర్శించగా.. తెలుగు వైభవాన్ని తెలుపుతూ అమృత వర్షిణి డ్యాన్స్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. అలాగే కేంద్ర విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వివిధ షార్ట్ ఫిల్మలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

విద్యుత్ శాఖ సేవలపై వినియోగదారులు సంతృప్తి

కొంతమంది వినియోగదారులు విద్యుత్తు శాఖ అధికారుల సేవలపై అభిప్రాయాలను వెల్లడించారు. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ప్రతి అధికారీ సానుకూలంగా స్పందిస్తున్నారని సత్వరమే సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. 1912 కాల్ సెంటర్ ద్వారా సంతృప్తి కర సేవలందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గృహ వినియోగానికి, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేస్తున్నారని.. అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని జిల్లాకు చెందిన పి. జనార్ధనరావు, జి. శ్రీనివాసరావు, సీహెచ్. శ్రీదేవి, బీవీజే వర్మ, ఎ. శ్రీనివాసు సంతృప్తి వ్యక్తం చేశారు. ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పి. ఆనంద్ బాబు, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, విద్యుత్తు శాఖ ఎన్. ఈ. నాగేశ్వరరావు, ఈఈలు కృష్ణమూర్తి, ధర్మరాజు, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, అధిక సంఖ్యలో వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ పసుమర్తి కుమార్తెకు డెంటల్ పీజీలో ఫస్ట్ క్లాస్

- డాక్టర్ చరిష్మాకు అభినందనలు తెలిపిన ఇల్లందు ఎమ్మెల్యే
- ఆనందానికి అవధులు లేవు

భద్రాద్రి కొత్తగూడెం, జులై 30 (నేటినిజం ప్రతినిధి) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు డివిజన్ లో సీనియర్ జర్నలిస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్యసంక్షేమ సంఘం అధ్యక్షులు ఇల్లందు పట్టణానికి చెందిన పసుమర్తి లక్ష్మణరావు కుమార్తె డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా మాస్టర్ డెంటల్ సర్జన్ (ఎండిఎస్) పీజీ కోర్సులో మొదటి స్థానంలో ఉత్తీర్ణురాలు అయింది. తెలంగాణ రాష్ట్రంలోని వైద్య విద్యలో అత్యున్నత కాలేజీలలో ఒకటైన ఖమ్మం కు చెందిన మమతా మెడికల్ కాలేజ్ డెంటల్ డాక్టర్ కోర్సులో అత్యంత ఫలితాలు సాధించింది. మొదట ఐదు సంవత్సరాలు అదే కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సైన్స్ బిడిఎస్ పూర్తి చేసి అనంతరం నీట్ ఎగ్జామ్ ద్వారా పీజీలో ఎండీఎస్ సీటు సాధించింది. మూడు సంవత్సరాల పాటు పీజీ కోర్స్ చదివి అనంతరం మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది.

ఇల్లందు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణరావు కూతురు డాక్టర్ సాయి చరిష్మా వైద్యవిద్యలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులు కావడంతో స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ ధమాలపాటి, వివిధ విద్యాసంస్థల అధిపతులు, హైదరాబాదుకు చెందిన శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్ డాక్టర్ సాయి చరిష్మను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కు డాక్టర్ సాయి చరిష్మా కలవగా ఎమ్మెల్యే చరిష్మను అభినందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ హరి సింగ్ నాయక్, పలువురు, జర్నలిస్టులు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా, ఆర్యవైశ్య సంఘంల నాయకులు అభినందించారు. మండల పరిధిలోని విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్, చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సాయి చరిష్మా కు శాలవులు కప్పి సన్మానించారు.

డాక్టర్ సాయి చరిష్మా ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు స్థానిక మాంటిసోరి హైస్కూల్లో విద్యను అభ్యసించింది. ఇంటర్ విజయవాడలో, అనంతరం మమతా డెంటల్ కాలేజీలో డాక్టర్ విద్య పూర్తి చేసింది. స్థానిక మార్గదర్శని హై స్కూల్ యాజమాన్యం అరవపల్లి రాధాకృష్ణ, రాంబాబు, అభినందనలు తెలిపారు. ఫలితాలు రావడంతో తమ కూతురు మొదటి ర్యాంక్ సాధించడంతో తండ్రి లక్ష్మణరావు, తల్లి రాణి, సోదరుడు సాయి అన్వేష్, ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారింట మరో దీపావళి లాగా సంతోషంగా ఉన్నారు.

గ్రామ సహాయకులు వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

-నిరవధిక నిరసన దీక్షలకు మద్దతు పలికిన

-వైఎస్సార్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బాడిశ సువాస్ మండల అధ్యక్షుడు నరసింహులు

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): రెవెన్యూ శాఖలో పని చేస్తున్న గ్రామ సహాయకుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమం తీవ్ర ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిరవధిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని ఏ ఒక్క రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించిన పరిస్థితి లేదని శాలిచాలని వేతనాలు తోటే బ్రతుకు వెళ్లదీయాల్సి వస్తుందని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతా బత్యాలు కుటుంబాన్ని పోషించడానికి కూడా సరిపోవడంలేదని వారన్నారు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో మరియు ప్రగతి భవన్లో చేసిన ప్రకటనకు కట్టుబడి పే-స్కేల్ జీవోను విడుదల చేసి తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి ఇతర రెవెన్యూ పనుల దగ్గర నుండి కరోనాకాలంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి అనునిత్యం వెన్నంటి ఉండి ప్రజలకు భరోసా కల్పించిన గ్రామ సహాయకులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని వారన్నారు గ్రామ సహాయకులు ఆనాదిగా రెవెన్యూ వ్యవస్థలో పనిచేస్తున్నారని వారికి అర్హతల మేరకు ప్రమోషన్లు కల్పించాలని 55 సంవత్సరాలు నిండిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కరోనా ఇతర ఆర్థిక పరిస్థితులు ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో xవైఎస్సార్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బాడిశ సువాస్ తదతరులు పాల్గొన్నారు

క్యాసినో కేసులో.. మరో ముగ్గురికి ఈడీ నోటీసులు

హైదరాబాద్, జులై 30: క్యాసినో కేసులో ఈడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో మరో ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసింది. సంపత్ తో పాటు హవాలా ఆపరేటర్లు వెంకటేష్, రాకేష్ కు ఈడీ నోటీసులు పంపింది. సోమవారం విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసుల్లో పేర్కొంది. చికోటి ప్రవీణ్, మాధవరెడ్డిలు సోమవారం విచారణకు హాజరు కాను న్నారు. అలాగే ఈ కేసులో ఈడీ నోటీసులు జారీ చేయడంతో సంపత్, వెంకటేష్, రాకేష్ లు కూడా ఈడీ విచారణకు హాజరుకానున్నారు.

కోక కోసం కొట్టుకున్న ఖాకీలు- ఆఖరికి కొలువే గోవిందా..

అమరావతి, జులై 30: సమాజాన్ని సన్మార్గంలో నడిపించాల్సిన పోలీసులే దారితప్పుతున్నారు.. పోలీసులు ఒక్కోసారి చేసే తప్పులు యావత్ పోలీసుశాఖకే చెడ్డపేరు తీసుకువస్తాయి. మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే.. మహిళ కోసం కొట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. కోక తెచ్చిన గొడవ ఆ పోలీసు అధికారి వీఆర్ కి వెళ్లేలా చేసింది.. ఓ మహిళా కానిస్టేబుల్ కోసం ఒక సీఐ, మరో కానిస్టేబుల్ బహిరంగంగా కొట్టుకోవడం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన పోలీసులే కోక కోసం నడిరోడ్డుపై కొట్టుకోవడం అందరూ వేలెత్తి చూపేలా చేసింది.

భీమవరం వన్ టౌన్ పోలీస్టేషన్లో ఓ లేడీ కానిస్టేబుల్ ని రాజేశ్ అనే కానిస్టేబుల్ బైక్ పై లిఫ్ట్ ఇస్తుండటాన్ని సీఐ కృష్ణ భగవాన్ చూసి తట్టుకోలేకపోయాడు. దీనితో ఈ విషయమై కానిస్టేబుల్ ని ప్రశ్నించి.. అజమాయిషీ చేసే తరుణంలో పర్సనల్ అనే మాట రావడంతో ఆ విషయం కాస్త చినికి చినికి గాలివానగా మారింది. ఆపై ఒకరిపై ఒకరు దాడిచేసుకునే వరకు వచ్చింది. జిల్లాలో పోలీసుశాఖ పరువుని తీసిన ఈ ఘటన ఉన్నతాధికారులకు కోపాన్ని తెప్పించింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినా.. విచారణ చేసిన ఉన్నతాధికారులు సీఐ తప్పుకి పనిష్మెంట్ ఇస్తూ వీఆర్ కు పంపారు. ఆడదాని కోసం రాజ్యాలే పోయాయని పురాణాల్లో చదువుకున్నాం.. ఒక్క మహిళా కానిస్టేబుల్ కోసం ఒక పోలీసు అధికారి, మరో కానిస్టేబుల్ నడిరోడ్డుపై తన్నుకోవడం భీమవరంలోచే చూస్తున్నామంటూ అక్కడవారంతా బహిరంగంగానే పోలీసుల చేసిన ఘటనపై దుమ్మెత్తి పోశారు. ఎంతవారలైనా కాంత దాసులే అనడానికి కోక కోసం పోలీసుల కొట్లాట ఉదాహరణగా చెప్పొచ్చేమో.

అంతర్జాతీయ పులి దినం సందర్భంలో వ్యాఘ్ర సంరక్షకుల ప్రయాసలను ప్రశంసించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 30: అంతర్జాతీయ పులి దినం సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాఘ్ర సంరక్షకుల ప్రయాసల ను ప్రశంసించారు.

"పులుల సంతతి ని సంరక్షించడం కోసం చురుకు గా కృషి చేస్తున్న వారందరిని అంతర్జాతీయ పులి దినం సందర్భం లో నేను ప్రశంసిస్తున్నాను. భారతదేశం లో 75,000 చ.కి.మీ. కి పైగా వ్యాపించిన 52 వ్యాఘ్ర అభయారణ్యాలు నిర్వహణ లో ఉన్నాయన్న విషయం మిమ్ములను గర్వపడేటట్టు చేస్తుంది. పులి జాతి ని సంరక్షించడం లో స్థానిక సముదాయాల కు ప్రమేయాన్ని కల్పించడం కోసం వినూత్నమైనటువంటి చర్యల ను చేపట్టడం జరుగుతోంది." అని పేర్కొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే కాషాయ పార్టీ రాద్ధాంతం : అధిర్ రంజన్

న్యూఢిల్లీ, జులై 30: రాష్ట్రపత్ని వ్యాఖ్యలతో కలకలం రేపిన కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌధరి తన వ్యాఖ్యలపై మరోసారి వివరణ ఇచ్చారు. తాను పొరపాటున నోరు జారానని, చిన్న అంశాన్ని కాషాయ పార్టీ రాద్ధాంతం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే కుయుక్తితోనే బీజేపీ దిగజారి వ్యవహరిస్తోందని ఆరోపించారు.

రాష్ట్రపతిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం కాగానే తాను నోరు జారానని వివరణ ఇచ్చానని గుర్తుచేశారు. రాష్ట్రపతిని అవమానించాలనే దురుద్దేశం తనకు ఎంతమాత్రం లేదని అన్నారు. దేశంలో అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని కించపరచాలని తాను అనుకోనని చెప్పారు. పలు రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరానని, తన వ్యాఖ్యలపై నేరుగా ద్రౌపది ముర్ముకు వివరణ ఇచ్చేందుకు తాను సిద్ధమయ్యానని తెలిపారు. ఈ భేటీలో తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తానని చెప్పారు. ధరల పెరుగుదల, అగ్నిపథ్ వంటి ఎన్నో అంశాలపై చర్చను దాటవేస్తున్న బీజేపీ చవకబారు రాజకీయ ఎత్తుగడలతో తన వ్యాఖ్యలపై రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు.

మద్యపాన నిషేధం వైసీపీ మ్యానిఫెస్టోలో లేదు : ఏపీ మంత్రి

అమరావతి, జులై 30: ఆంధ్రప్రదేశ్‌లోని వైసీపీ ప్రభుత్వం మద్యపాన నిషేధం ఎక్కడా చెప్పలేదని, అది తమ మ్యానిఫెస్టోలో లేనే లేదని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

దశలవారీగా మద్యం నియంత్రణ చేస్తామని మద్యం ధరను ఫైవ్‌స్టార్ హోటల్ రేట్లకు తీసుకెళ్తామని ప్రకటించామని ఆయన ఇవాళ మీడియా సమావేశంలో వెల్లడించారు. మద్యం తాగేవారి సంఖ్య తగ్గిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఉన్న బార్లను, వైన్స్‌ల సంఖ్యను తగ్గించామని తెలిపారు.

గతంలో 45వేల బెల్ట్‌షాపులుండగా వాటిని పూర్తిగా రద్దు చేశామని మంత్రి పేర్కొన్నారు. తాము అధికారంలో వచ్చిన నాడు 4500 వైన్స్ దుకాణాలు ఉండగా దానిని 2900కు కుదించామని తెలిపారు.

ఇకపై సైనికుల అనాథ పిల్లలకు సాయంగా నెలకి..రూ.3వేలు

న్యూఢిల్లీ, జులై 30: ఇకపై సైనికుల అనాథ పిల్లలకు నెలకి రూ.3వేలు అందజేయనున్నట్లు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వెల్లడించారు. ఇప్పటి వరకు వీరికి నెలకు రూ. 1,000 చెప్పున లభించేది.

ఇకపై రూ. 3 వేల చెప్పున అందజేస్తారు. రక్షణ దళాల్లో సేవలందించిన వారి కుటుంబాల పట్ల మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. పెంచిన సాయంతో అనాథ పిల్లలు గౌరవప్రదంగా మెరుగైన జీవితాన్ని జీవించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.

కేంద్రీయ సైనిక్ బోర్డు నిర్వహిస్తున్న పథకం ద్వారా ఈ సాయాన్ని మాజీ సైనికుల అనాథ పిల్లలకు అందిస్తారు. 21 సంవత్సరాల లోపు వయసున్న అవివాహిత కుమార్తె, కుమారుడు ఈ

ఆగస్టు 1న ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

మెదక్, జులై 30(నేటినిజం ప్రతినిధి): జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ వారం (ఆగస్టు ఒకటో తేదీన) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 1న సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి జరగదని... దీనిని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల కోసం నిర్వహించే ప్రజావాణి తాత్కాలికంగా నిర్వహించకపోవడం వల్ల మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం ప్రజలు రావద్దని అదనపు కలెక్టర్ రమేష్ విజ్ఞప్తి చేశారు.

భారీగా గుట్కాల పట్టివేత

వరంగల్, జులై 30: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి గ్రామ శివారులోని చిట్యాలకు వెళ్లే దారిలో ఈరోజు వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీగా గుట్కాలు పట్టుబడ్డాయి. పెనుగొండ శంకర్, ఆటో డ్రైవర్ కాంకానాల రాజు లు ఆటోలో రూ. 2 లక్షల 13 వేల విలువైన ఐదు అంబార్ బస్తాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా అంబర్ ఫ్యాకెట్లు తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకుని వారిద్దరితో పాటు నడికూడా మండలం పరికోల్ కు చెందిన పటేల్ మల్లేశ్ (పిట్ట మల్లేష్) ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

గిరిజన యూనివర్సిటీని వెంటనే ప్రారంభించాలి....

-రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షులు

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి):ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగాజిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కారణంగా ములుగు జిల్లాలో ఇప్పటివరకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయకపోవడం సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్లు మంజూరు చేసినట్లు దాంతో పాటు భూసేకరణ 335 ఎకరాలు జరిగినట్లు గిరిజన సంక్షేమ శాఖ తెలిపిందన్నారు.అదేవిధంగా యువజన విభాగం అధ్యక్షులు అన్న తిరుపతి మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసంకేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయలేదని గిరిజన శాఖ తెలిపింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులతో చెలగాటమాడే సహించేది లేదని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే యూనివర్సిటీ ప్రారంభించాలనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బల్ల ప్రతాప్ ,గణేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ముంజల సరోజన నివాళులర్పించిన మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా.వెంకటాపూర్ ్లపాడు మండలం.వెంకటాపూర్ తాళ గ్రామం.. దశదినకర్మ(పెద్దకర్మ) కు హాజరై నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సీనియర్ నాయకులు గోవింద్ నాయక్

వివరాల్లోకి వెళితే తేదీ20.7.2022. బుధవారం రోజున వెంకటాపూర్ తాళ్లపాడు గ్రామానికి చెందిన శ్రీ ముంజల సరోజన గారు మరణించడం జరిగింది కావున ఈరోజు30.7.2022 శనివారం దశదిన కర్మ కు హాజరై చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ మృతురాలు కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుమారులకు భరోసా కల్పించి మనోధైర్యాన్ని కల్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మెడబోయిన అశోక్ అధికార ప్రతినిధి ముదతనపల్లి మోహన్ గోవింద రావుపేట మండల అధ్యక్షులు సాయి ప్రతాప్ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఆదిరెడ్డి గోవిందరావుపేట మండలం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ నాయక్ గ్రామస్తులు బాల్ ని శ్రీనివాస్ శోభన్ వారి కుటుంబ సభ్యులు ప్రముఖులు తదితరులు హాజరై నివాళులు అర్పించారు

రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కొనసాగుతున్న నిరవధిక సమ్మె

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మేము గత ఐదు రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నాం తాసిల్దార్ ఆఫీస్ టెంట్ వేసుకొని సమ్మె చేస్తున్నాం మా యొక్క సమస్యల్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతారని ఆశిస్తున్నాం ఈరోజు అనగా రాష్ట్ర జేఏసీ పిలుపువేరకు ఎటురునాగారం మండలం జేఏసీ మండల అధ్యక్షులు జబ్బ నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో గులాబీ పువ్వు ఇచ్చి తాసిల్దార్ ఆఫీస్ సిబ్బందికి ఇచ్చి మద్దతు తెలపాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ గంపల శంకర్ గారు మాట్లాడుతూ. గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేలు ఇస్తానని హామీ ఇచ్చినారు

రెండు సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు అమలు కాలేదు తక్షణమే వీఆర్ఏ సమస్యలని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు విఆర్ఓ ములుగు జిల్లా కమిటీ సభ్యులు పక్కన రాములు గారు మాట్లాడుతూ వీఆర్వో వీఆర్ఏ సమస్యల్ని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు మండల ఏటూర్ నాగారం అధ్యక్షులు నరసయ్య వీఆర్ఏ వీఆర్ఏ సమస్యల్ని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు సంఘీభావం తెలిపిన వారు.

1., PRRU ములుగు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ టీచర్ యూనియనుగారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేలు చదువుకున్న వీఆర్ఏలకు ప్రమోషన్ మరియు 50 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు పి ఆర్ టి యు యూనియన్ తరపున పూర్తి సంఘీభావం చెరుకుల ధర్మయ్య పి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు విఆర్ఓ వీఆర్ఏ సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ 3.కోయడ మల్లయ్య టీచర్ పిఆర్టియు రాష్ట్ర కమిటీ కార్యదర్శి తక్షణపరచుకంచాలని డిమాండ్ చేసినారు 4. సోలం సత్యం పి ఆర్ టి యు ఏటూరు నాగారం మండల ఏ అంజయ్య కన్నాయిగూడెం. మండల అధ్యక్షులు పిఆర్టియు మడప సమ్మయ్య పి ఆర్ టి యు ఏటూర్ నాగారం మండల కార్యదర్శి ఎస్కె లైవ్ పి ఆర్ టి యు ఇటి కార్యక్రమంలో. జాడి వెంకటేశ్వర్లు విఆర్ఓ. మాటూరి నరేష్ ఆకు విజయం వీఆర్వో విఆర్ఓ.జీతీతి వైదేయ. సీనియర్ అసిస్టెంట్. సరళా దేవి సభ ఆర్డినేట్ ఈసం లక్ష్మి. సంఘీభావం తెలిపినారు ఇటి కార్యక్రమంలో పాల్గొన్న వీఆర్ఏలు జేఏసీ ఎటునాగారం మండల ప్రధాన కార్యదర్శి గోగు విజయలక్ష్మి జేఏసీ కన్వీనర్ బొల్లి రాము జేఏసీ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకటయ్య జేఏసీ కమిటీ సభ్యులు కాళ్ళ రాము జేఏసీ కమిటీ సభ్యులు బత్తుల కృష్ణ జేఏసీ కమిటీ సభ్యులు బందెల నరసయ్య జేఏసీ కమిటీ సభ్యులు గద్దల కృష్ణ జేఏసీ కమిటీ సభ్యులు కంచె లక్ష్మయ్య జేఏసీ కమిటీ సభ్యులు మదరి దేవి గార్లు పాల్గొన్నారు.

పేదోళ్ల దేవుడు కేసీఆర్ : ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కరీంనగర్ , జులై 30: తెలంగాణ రాష్ట్రంలోని పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భారం కావద్దని భావించి దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టి ఒక లక్షా నూట పదహార్రూపాయాలు అందిస్తున్న పేదోళ్ల దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 12, 13, 31,34,37 డివిజన్ ల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందించారు. ఇద్దరు సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు 40000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమం ప్రతి ముఖాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. పేద కుటుంబాల్లో అనందం నింపుతున్న పథకం కళ్యాణ లక్ష్మి అన్నారు. రామగుండం నియోజకవర్గంలో మాంజూరైనా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు చెక్కులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటం ఇంటింటికి వెళ్లి అందిస్తు లబ్ధిదారులు ముఖాల్లో అనందం చూస్తున్నమన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు పెంట రాజేష్ అడ్డాల స్వరూప రామస్వామి నాయకులు బోడ్డు రవీందర్ జే.వి.రాజు రాకం వేణు నారాయణదాసు మారుతి మెతుకు దేవరాజ్ విజయ్ కుమార్ చేతల కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వాడ అణు కేంద్రంతో ఉత్తర కోస్తాకు ముప్పు: సీపీఎం

శ్రీకాకుళం, జులై 30: రణస్థలం మండలం పరిధిలోని కొవ్వాడ గ్రామంలో ప్రతిపాదిత అణువిద్యుత్ కేంద్రం (ఎన్‌పీపీ) ఉత్తర కోస్తా జిల్లాల ప్రజల భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని సీపీఎం అభిప్రాయపడుతున్నది. అందుకని తక్షణమే ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం జిల్లా కార్యదర్శి డీ గోవిందరావు మీడియాతో మాట్లాడుతూ అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ రాజ్యసభలో చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ.. ఈ ప్రాజెక్టుతో నిర్వాసితులకు ఇబ్బందులు తప్పవన్నారు. ఈ ప్రాంతం భూకంపాలకు గురవుతున్నందున ఎన్‌పీపీ ఏర్పాటుకు అనువైంది కాదన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలన్నీ అణువిద్యుత్ కేంద్రాలను మూసివేశాయని గోవిందరావు గుర్తుచేశారు. అణు విద్యుత్ కేంద్రాలు ప్రజల భద్రతకు చాలా ప్రమాదకరమని పేర్కొన్న ఆయన.. దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి సరైన సాంకేతికత లేనప్పటికీ ప్లాంట్ ఏర్పాటుపై భారత ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపుతుందో అర్థం కావడం లేదన్నారు. ప్లాంట్ పూర్తయిన తర్వాత ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే.. ఒడిశాలోని చత్రాపూర్ నుంచి విశాఖపట్నం వరకున్న ప్రజలు ప్రభావితమవుతారని చెప్పారు. ఇది ఆ ప్రాంతంలో కాలుష్య స్థాయిలను కూడా పెంచుతుందని తెలిపారు.ప్రతిపాదిత అణు విద్యుత్ కేంద్రాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై సీపీఎం ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నదని గోవిందరావు చెప్పారు. కేంద్రం ఏకపక్షంగా తీసుకుంటున్న ఈ చర్యకు వ్యతిరేకంగా మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఐక్యంగా పోరాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలను కాదని ఎన్‌పీపీని కొవ్వాడలో ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించుకుంటే.. జరిగే పరిణామాలకు కేంద్రంలోని బీజేపీ నాయకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు జీ సింహాచలం, కే నాగమణి, పీ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు మాజీ ఎంపీ పొంగులేటి ఆహ్వానం

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును తమ కుమార్తె వివాహానికి ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ పర్యనటలో ఉన్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును జూబ్లీహిల్స్ లోని ఆయన అధికారిక నివాసంలో మాజీ ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రామసహాయం సురేందర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆగస్టు 12న పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె సప్నిరెడ్డి, అర్జున్ రెడ్డిల వివాహానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందించారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

అంగన్ వాడి ఆయాలకు చీరల పంపిణీ

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): అంగన్ వాడి ఆయాలకు చీరల పంపిణీ చేసిన ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ గారు

ములుగు పట్టణంలో గల అంగన్ వాడి సెంటర్ లో అంగన్ వాడి టీచర్లకు,ఆయాలకు చీరల పంపిణీ చేసి వారికి పలు సూచనలు తెలియజేశారు. అంగన్ వాడి సెంటర్లో గల పిల్లల ఆరోగ్యం పై దృష్టి సారించాలని మరియు పిల్లలకి పౌష్టికాహారాన్ని అందజేయాలని ,అంగన్ వాడి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ.చి.సా ప్రేమలత గారు మరియు అంగన్ వాడి సూపర్వైజర్ గారు మరియు ములుగు సర్పంచ్ బండారి నిర్మల హరినాథం గారు పాల్గొన్నారు.

తెలుగు వారు గర్వించదగ్గ సాహితీమూర్తి సినారె -వెంకయ్యనాయుడు

హైదరాబాద్, జులై 30: యావత్ తెలుగు ప్రపం చం ఎల్లకాలం గుర్తుంచుకునే మహాకవి, తెలుగు కీర్తి, సాహితీమూర్తి డాక్టర్ సి.నారాయణరెడ్డి అని భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. మాతృభాషను తాను ప్రేమిస్తూ తన రచనల్లో ఈ అభిమానాన్ని ప్రతిబింబించడంతో పాటు సమాజంలో మాతృభాష ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పిన మహనీయుడు సినారె అని ఆయన పేర్కొన్నారు.

రవీంద్రభారతిలో శుక్రవారం డాక్టర్ సి.నారాయణరెడ్డి 91వ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని సినారె జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ ఒడియా రచయిత్రి డాక్టర్ ప్రతిభారాయ్‌కి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినారె కవిత్వం, సాహిత్యం ఎప్పుడు మానవ జీవనం, తత్వం, ప్రకృతిని ప్రేమించడం తదితర అంశాల చుట్టూనే సాగాయన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగంలో చెరగని ముద్ర వేసిన సినారె సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా సి.నారాయణరెడ్డి రచనల సంకలనం 'వ్యాస పూర్ణిమ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత్రి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభారాయ్‌కు సినారె జాతీయ పురస్కారంతో పాటు 5 లక్షల నగదు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఓల్గా, నారాయణరెడ్డి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జి.చెన్నయ్య, సినారె కుటుంబ సభ్యులు చరణ్‌రెడ్డి, మనస్విని పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ నృత్య గురువు దీపికారెడ్డి నిర్వహణలో ప్రదర్శించిన 'మన భాష తెలుగు భాష, అష్టవిధి శృంగార నాయికలు' రూపకాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినా మంత్రి దయాకర్ రావు

మహబూబాబాద్, జులై 30 (నేటినిజం ప్రతినిధి): కేంద్రంలోని గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఇదే పాఠశాలలో ఇటీవల ఆహారం వికటించి, పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు

ఈ విషయంపై సంబంధిత అధికారులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు

హాస్టల్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పరిశీలించి, పరిసరాలు పరిశుభ్రంగా లేవని హాస్టల్ వార్డెన్ పై ఇతర అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి తో పాటు మహబూబాబాద్ నియోజక వర్గం శాసనసభ్యులు శంకర్ నాయక్, తొర్రూరు జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గుంటూరు జిల్లాలో మంకీపాక్స్ కలకలం..

8 ఏండ్ల బాలుడి ఒంటిపై దద్దుర్లు

అమరావతి, జులై 30: ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో మంకీపాక్స్ అనుమానిత కేసు నమోదయ్యింది. ఉపాధి కోసం ఒడిశా నుంచి పల్నాడు జిల్లాకు వచ్చిన కుటుంబంలోని బాలుడు(8) ఒంటిపై దద్దుర్లు రావడంతో తల్లిదండ్రులు అతడిని గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించారు.

రెండువారాలు గడుస్తున్న దద్దుర్లు దక్కకపోవడంతో వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తూ బాలుడి నమూనాలను సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వచ్చే రిపోర్టు ఆదారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని జీజీహెచ్ అధికారులు వివరించారు.

చెరుకూరు గ్రామ సర్పంచ్ పై గ్రామస్తులు ఆగ్రహం



ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): వాజేడు మండలం చెరుకూరు గ్రామ పంచాయతీలో గత రెండు నెలల క్రితం గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఆ గ్రామ సభలో గ్రామస్తులు చెప్పిన చెరుకూరు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి బావులపై గిలకలు వేయించ మని చెప్పారు మరియు చెరుకూరు గ్రామ పంచాయతీలో వీధిలైట్లు సమస్యను తీర్చాలని తెలియజేశారు, మరియు బీసీ కాలనీ కి వెళ్ళు దారి వద్ద వర్షం నీరు వెళ్ళటానికి తుర వెయ్యాలని తెలిపారు.

గ్రామస్తులు తాగునీరు వాటర్ ట్యాంక్ దగ్గర మురుకు నీరు చేరడం వల్ల వర్షాకాలం కావడంతో ఆ నీరు తాగడంతో సీజనల్ ఫీవర్స్ వస్తున్నాయని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. గత రెండు నెలల క్రితం పెట్టిన గ్రామ సభలో గ్రామస్తులు చెప్పినవి ఏ ఒక్కటి కూడా తీర్చకపోవడం వలన చెరుకూరు గ్రామ సర్పంచ్ పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఉన్నత అధికారులు చొరవ తీసుకొని చెరుకూరు గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలను తొలగించేలా చెయ్యాలని కోరుతున్నారు

ఆహ్వానము
తెలుగు వెంకటేష్ గారు రచించిన "నూర్జహాన్ కు ప్రేమలేఖ"
పుస్తకావిష్కరణ సభ
2022 జులై-31 (ఆదివారం), సా॥ 5 గం॥లకు, మంచికంటి భవన్, ఖమ్మం.
సభాధ్యక్షులు : శ్రీ పోతగాని సత్యనారాయణ
ముఖ్యఅతిథి : శ్రీ కటుకోర్ముల ఆనందాచారి
తెలంగాణ సాహితి రాష్ట్ర కన్వీనర్
ఆత్మీయఅతిథులు : శ్రీ సీతారాం, ప్రముఖ కవి
: శ్రీ ప్రసేన్, ప్రముఖ కవి
: శ్రీమతి వురిమళ్ళ సునంద, ప్రముఖ కవయిత్రి
రచయిత : శ్రీ తెలుగు వెంకటేష్
పుస్తక పరిచయం : డా॥ కటుకోర్ముల రమేష్
నూర్జహాన్‌కు ప్రేమలేఖ
స్వాగత వచనాలు : శ్రీమతి తోట సుభాషిణి
వందన సమర్పణ : శ్రీ గరికపాటి మణీందర్
తెలంగాణ సాహితి - ఖమ్మం

అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి) బ్యాటరీ స్టోరేజీ కోసం (పి ఎల్ ఐ) పథకం

న్యూఢిల్లీ, జులై 30: అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి) బ్యాటరీ స్టోరేజీ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకం కింద ఎంపిక చేసిన చేయబడిన ముగ్గురు బిడ్డర్లు 2022 జూలై 28 న ఇక్కడ ప్రోగ్రామ్ అగ్రిమెంట్ పై సంతకం చేశారు.

ఎసిసి బ్యాటరీ స్టోరేజీ కోసం పిఎల్ఐ పథకం గురించి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే మాట్లాడుతూ – "బ్యాటరీ తయారీకి మనం దార్శనికత ను నిర్దేశించుకుని , ఈ అభ్యుదయ రంగం లో ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలతో పోటీపడుతున్నందున ఇది భారతదేశం యొక్క తయారీ పరిశ్రమలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుంది" అన్నారు. ఎసిసి బ్యాటరీ స్టోరేజీ కోసం పిఎల్ ఐ స్కీం గురించి వ్యాఖ్యానిస్తూ, ఇది ఈవీ ఎకోసిస్టమ్, ఎనర్జీ స్టోరేజీ మార్కెట్ కు అనుకూలంగా ఉంటుందని, ఎందుకంటే ఇది ఈవి లు, పునరుత్పాదక అవసరాలకు మద్దతు ఇస్తుం దని ఇంకా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. నేడు పెద్ద కంపెనీలు భారతదేశంలో బ్యాటరీ తయారీలో పెట్టుబడులు పెడుతున్నాయి. మనం వారికి మద్దతు ఇవ్వాలి. ఇంకా భారతదేశాన్ని నిజమైన ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాలి. కాప్ 26లో గౌరవ ప్రధాని మోదీ ఇచ్చిన పంచామృతం పట్ల భారతదేశ నిబద్ధతను సాధించడానికి కూడా ఇది మనకు సహాయపడుతుంది" అని ఆయన అన్నారు.

రిలయన్స్ న్యూ ఎనర్జీ లిమిటెడ్, ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్, రాజేష్ ఎక్స్పోర్ట్స్ లిమిటెడ్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఈ కంపెనీలు భారతదేశ ? 18,100 కోట్ల కార్యక్రమం కింద ప్రోత్సాహకాలను పొందుతాయి. పిఎల్ ఐ ప్రోగ్రామ్ కింద భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా కేటాయించబడ్డ సామర్థ్యాలకు అదనంగా, ప్రయివేట్ ప్లేయర్ లు ది95 జి డబ్ల్యు హెచ్ వరకు బ్యాటరీ తయారీ సామర్థ్యాన్ని అందించగలవని భావిస్తున్నారు.

ఎసిసి బ్యాటరీ స్టోరేజీ పిఎల్ఐ పథకం కింద 128 గిగావాట్ల తయారీ సామర్థ్యం ఉన్న కంపెనీల నుండి మొత్తం పది బిడ్లు వచ్చాయి.

ఎసిసి పిఎల్ఐ కార్యక్రమం కింద, తయారీ కేంద్రాన్ని రెండు సంవత్సరాల వ్యవధిలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. భారతదేశంలో తయారైన బ్యాటరీల అమ్మకంపై ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో ఈ ప్రోత్సాహకాలను పంపిణీ చేస్తారు.

కార్యక్రమ ఒప్పందంపై సంతకాలు చేసిన బిడ్డర్ లను భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణ పాల్ కూడా అభినందించారు. ఫేమ్ 2, ఆటో, ఆటో కాంపోనెంట్స్ కోసం పిఎల్ఐ స్కీం బ్యాటరీ తయారీ వరకు దేశంలో ఈవి ఎకోసిస్టమ్ అభివృద్ధికి గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం స్థిరమైన విధానం, నియంత్రిత మద్దతు , సాధ్యం చేయగల వ్యవస్థ లను అందించింది" అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా, భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అరుణ్ గోయల్ మాట్లాడుతూ " మహమ్మారి మధ్యలో దేశంలో బ్యాటరీ తయారీని ప్రోత్సహించడానికి 13 నెలల రికార్డు సమయం (గెజిట్ నోటిఫైడ్– జూన్ 2021 ,ప్రోగ్రామ్ అగ్రిమెంట్ సంతకం– జూలై 2022) లో పిఎల్ఐ ఎసిసి ప్రోగ్రామ్ పై ఎంహెచ్ ఐ విజయవంతంగా పూర్తి అయింది. ఇప్పుడు ప్రైవేట్ సంస్థలు ఆటగాళ్ళు నాయకత్వం వహించడానికి ప్రపంచ ఛాంపియన్లుగా మారడానికి ,ఇంధన నిల్వ విభాగంలో దేశాన్ని గ్లోబల్ హబ్ గా మార్చడానికి ఇది సరైన సమయం. ముందుకు సాగుతున్న ప్రయాణంలో వారికి నా శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

18,100 కోట్ల రూపాయల బడ్జెట్ వ్యయంతో భారతదేశ తయారీ సామర్థ్యాలను పెంపొందించడానికి ఎసిసి యాఖై (50) గిగా వాట్ అవర్ (జిడబ్ల్యుహెచ్) తయారీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకం 'నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి) బ్యాటరీ స్టోరేజ్' పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పైన పేర్కొన్న చొరవ కింద, అధిక దేశీయ విలువ జోడింపును సాధించడం, అదే సమయంలో భారతదేశంలో బ్యాటరీ తయారీ సమతల వ్యయం ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో ఉండేలా చూడటం ప్రభుత్వ ఉద్దేశం.

ఈ ప్రోగ్రామ్ స్వభావరీత్యా సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత మైనది. అందువల్ల బ్యాటరీల వాంఛిత అవుట్ పుట్ పై మాత్రమే దృష్టి కేంద్రీకరించే విధంగా రూపొందించబడింది.

తద్వారా లబ్ధిదారుని సంస్థకు తగిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం , సంబంధిత ప్లాంట్ , మెషినరీ, ముడిపదార్థాలు ఇంకా ఏదైనా అప్లికేషన్ ని అందించడానికి సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయడం కోసం ఇతర మధ్యంతర గూడ్స్ ని ఎంచుకునే స్వేచ్ఛ ఉంటుంది.

ఈ కార్యక్రమం దేశీయ తయారీని పెంపొందించే పెట్టుబడిని ఆశిస్తుంది .ఎలక్ట్రిక్ వాహనాలు ,స్థిరమైన స్టోరేజీ రెండింటి కోసం బ్యాటరీ స్టోరేజీ డిమాండ్ సృష్టించడంతో పాటుగా దేశంలో ఒక సంపూర్ణ దేశీయ సప్లై ఛైయిన్ ను, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అభివృద్ధి చేస్తుంది. ముడిచమురు దిగుమతులను గణనీయంగా తగ్గించడం ,జాతీయ గ్రిడ్ స్థాయిలో పునరుత్పాదక వాటాను పెంచడం వల్ల ఎసిసి పిఎల్ఐ పథకం దేశానికి పొదుపును నేరుగా ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు.

అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ (ఏ సి సి) (?18,100 కోట్లు) కోసం ఈ పిఎల్ఐ పథకం, ఆటోమోటివ్ రంగానికి ఇప్పటికే ప్రారంభించబడిన పిఎల్ఐ (?25,938 కోట్లు) పథకం, ఇంకా ఎలక్ట్రిక్ వాహనాల తయారీని వేగంగా స్వీకరించడం (ఎఫ్ ఎ ఎమ్ ఇ) కోసం ?10,000 కోట్ల తో చేపట్టిన కార్యక్రమం ద్వారా సాంప్రదాయ శిలాజ ఇంధన ఆధారిత ఆటోమొబైల్ రవాణా వ్యవస్థ నుండి పర్యావరణపరంగా పరిశుభ్రమైన, స్థిరమైన, అధునాతనమైన ,మరింత సమర్థవంతమైన ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఆధారిత వ్యవస్థ వైపు భారతదేశం దూసుకెళ్లడానికి వీలు కల్పిస్తుంది.

ప్రపంచ స్థాయి ఉత్పాదక గమ్యస్థానంగా భారతదేశ తిరుగులేని పురోగతిపై పరిశ్రమ తన విశ్వాసాన్ని పునరుద్ఘాటించింది, ఇది ఆత్మనిర్భర్ భారత్ – స్వావలంబన భారతదేశం అనే గౌరవ ప్రధాన మంత్రి పిలుపుకు అనుగుణంగా ప్రతిధ్వనిస్తుంది.

ఓటరు నమోదులో ఆధార్ అనుసంధానం స్వచ్ఛందమే. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వై వి గణేష్.

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పకుండా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వై వి గణేష్ అన్నారు. శనివారం రోజున కలెక్టర్ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, బి ఎల్ ఓ లకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సంఘం నూతనంగా కొన్ని మార్పులుచేయడం జరిగింది. ఇందులో ఫారం 6, 6ం, 6ః, 7, 8 మొదలగు ఫారాలను పంపించడం జరిగింది.

ఫారం 6. నూతన ఓటు హక్కును నమోదు చేసుకోవడం కోసం.

ఫారం 6ం. విదేశాలలో ఉన్న నూతన ఓటు హక్కును నమోదు చేసుకోవడం కోసం.

6ః. ఆధార్ అనుసంధానం, ఆధార్ కార్డు సంఖ్య యొక్క సమాచారం.

ఫారం 7. ప్రతిపాదిత పేరును చేర్చడం లేదా తొలగించడం కొరకు.

ఫారం 8. ప్రస్తుతం ఓటరు జాబితాలో నివాస మార్పు, దిద్దు బాటు లేకుండాకొత్త ఎపిక్ జారీ చేయడం కోసం. ఓటరు జాబితాలో సవరణల కోసం, వైకల్యం ఉన్న వ్యక్తిని గుర్తించడం కొరకు, పై నియమాలను అనుసరిస్తూ భారత ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన గరుడ యాప్ ద్వారా సంబంధిత బిఎల్ఓ లకు ఆగస్టు 31,2022 నుండి 31,03,2023 లోగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ . విజయభాస్కర్, ఎమ్మార్వో. సత్యనారాయణ స్వామి, డి ఎ ఓ. రమాదేవి. జిల్లా ఎలక్షన్ కమిషన్ మాస్టర్ ట్రైనర్. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ సీఎం అయ్యాకే.. సినీ రంగానికి ప్రాధాన్యత- ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, జులై 30: కేసీఆర్ సీఎం అయిన తర్వాత సినిమా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో పైడి జయరాజ్ వారి ఆధ్వర్యంలో లక్నవరం గెస్ట్ హౌస్ ప్రివ్యూ షోకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్ర రంగానికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే నన్నారు. అంతకు ముందున్న ప్రభుత్వాలు సినిమా రంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కేసీఆర్ సీఎం అయిన తర్వాత మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో సినిమా రంగానికి, పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత కేసీఆర్ దేనన్నారు. తెలంగాణలో ఉన్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి, రామప్ప, లక్నవరం, సోమశిల, బోనగిరి ఖిల, గోల్కొండ, బిర్లా మందిర్, నాగార్జున సాగర్, వేయి స్తంభాల దేవాలయం దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సినిమా షూటింగ్ లకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, డైరెక్టర్ అయిలు రమేష్, ప్రేమ్ రాజ్, సాయి కిరణ్ కర్య అసంపల్లి శ్రీనివాస్, రాజు ఇనుముల, డీఓపీ శివ బత్తుల, ఉదయ్ కుమార్, జూనియర్ పవన్ కళ్యాణ్, ముక్కెర రమేష్, నటీనటులు సాయితేజ, నిహారిక, దేవికృతి, రాజు, సినిమా యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వజ్రోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు.. హైటెక్స్‌లో 8న ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, జులై 30: రాష్ట్రంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నిర్వహణపై కమిటీ చైర్మన్, ఎంపీ కే కేశవరావు నేతృత్వంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జీఏడీ విభాగం సిద్ధం చేసిన ప్రతిపాదనలపై చర్చించారు. ఉత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయడం, హైదరాబాద్‌లో ముఖ్యమైన భవనాలు, స్మారక చిహ్నాల వద్ద విద్యుత్తు దీపాలంకరణ, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్య సమరయోధుల, జాతీయ నాయకుల చిత్రాలతో హోర్డింగ్‌లు, బిల్–బోర్డ్‌ల ప్రదర్శన, ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహణ, సినిమా హాళ్లలో, పాఠశాలల్లో, కళాశాలల్లో దేశభక్తి చిత్రాల ప్రదర్శన, జానపద పాటలు, నృత్యాలు చేయించాలని నిర్ణయించినట్టు చెప్పారు.

పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, నాటికలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పరేడ్ నిర్వహించడంతోపాటు స్వాతంత్ర్య పోరాటంపై పెయింటింగ్, ప్రదర్శనలు –ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్‌పై అంబేదర్ విగ్రహం నుంచి విద్యార్థులతో ర్యాలీ, సంజీవయ్య పార్, జాతీయ జెండా స్తంభం వరకు జీహెచ్ఎంసీ సిబ్బందితో ర్యాలీ నిర్వహణపై చర్చించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, సీఎం వోఎస్డీ దేశపతి శ్రీనివాస్, సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఆగస్టు 8న సీఎం కేసీఆర్ హైటెక్స్‌లో వేడుకలను ప్రారంభించి, ప్రసంగిస్తారు. ఆగస్టు 22న ఎల్బీ స్టేడియంలో ముగింపు కార్యక్రమం జరుగుతుంది. మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఏర్పాట్లను సమన్వయం చేస్తారు.

అనుమానాస్పద స్థితిలో కూలీ మృతి

ములుగు , జులై 30 (నేటినిజం ప్రతినిధి): ములుగు (మం) జంగాలపల్లిలో శ్రీ వేంకటసాయి రైస్ మిల్లులో బీహార్ కు చెందిన గుడ్డు అనే కూలీ అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. రైస్ మిల్లులోని చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందాడు. అయితే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ములుగు ఏ.ఎస్.పి సుధీర్ రాంనాథ్ కెకన్ ఎఖూ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇండస్ట్రీలో విషాదం.. ప్రముఖ నటుడు మృతి



న్యూఢిల్లీ, జులై 30: సినీపరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకుంది. మలయాళ నటుడు శరత్ చంద్రన్(37) శుక్రవారం మృతి చెందాడు. కారణం ఏంటో తెలియదు గాని కొచ్చిలోని తన నివాసంలో విగత జీవిగా కనిపించాడు. ఈయన మరణం పట్ల మలయాళ ఇండస్ట్రీ తీవ్రగ్రాంతి వ్యక్తం చేస్తుంది. ప్రముఖ మలయాళ నటుడు ఆంటోని వర్గీస్ సోషల్ మీడియా ద్వారా శరత్ మృతి పట్లగ్రాంతి వ్యక్తం చేశాడు.

శరత్ సినిమాల్లోకి రాకముందు ఐటీ సంస్థలో ఉద్యోగం చేసేవాడు. సినిమాలపై ఉన్న ఆసక్తితో జాబ్‌ను వదిలేసి అవకాశాల బాట పడ్డాడు. మొదట డబ్బింగ్ ఆర్టిస్టుగా అవకాశం వచ్చింది. అలా డబ్బింగ్ ఆర్టిస్టుగా కెరీర్‌ను ప్రారంభించి 'అనిస్య' సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తరువాత 'అంగమాలై డైరీస్', 'ఒరు మెక్సికన్ అపరత', 'కూడే' వంటి సినిమాలతో మాలీవుడ్‌లో మంచి నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.

ఫిబ్రవరిలో కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు

హైదరాబాద్, జులై 30: ఎట్టకేలకు రక్షణ మంత్రిత్వ శాఖ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలతో పాటు బోర్డు పరిధిలోని సమీప మున్సిపాలిటీల్లో విలీనం వంటి అంశాలపై అధికారికంగా ప్రకటన చేసింది. ఏడాదిన్నరగా రక్షణ మంత్రిత్వ శాఖ ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకుండా, ఎన్నికలు నిర్వహించకుండా, విలీన ప్రతిపాదనలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తూ వస్తున్నది.

కంటోన్మెంట్ బోర్డులకు నిధులను కేటాయించకుండా, బకాయిల విడుదల ఊసే లేకుండా బోర్డులను నిర్వీర్యం చేసే విధంగా ముందుకు సాగుతూ, ప్రజలను ఇబ్బందుల పాల్జేసింది. ఈ క్రమంలో శుక్రవారం లోక్‌సభలో మహారాష్ట్రలోని రామ్‌టెక్ నియోజకవర్గానికి చెందిన ఎంపీ కృపాల్ బాలాజీ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ది కంటోన్మెంట్స్ యాక్ట్ 2006లో సవరణలతో రూపొందించిన బిల్లు చివరి దశలో ఉందని తెలిపారు.

బోర్డు ఉపాధ్యక్షుడిని నేరుగా ఎన్నుకోవడంతో పలు అంశాలు ఈ బిల్లులో ఉన్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో నూతన బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తర్వాతే ఎన్నికలు నిర్వహించే అవకాశముందని స్పష్టం చేశారు. ఇక కంటోన్మెంట్‌లోని సివిలియన్ ప్రాంతాలను వేరు చేసి, సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై సంబంధిత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు.

కంటోన్మెంట్ బోర్డుకు ఉపాధ్యక్షుడిని నేరుగా ఎన్నుకోవడం, సివిల్ ఏరియా కమిటీలను బలోపేతం చేయడం, ఉపాధ్యక్షుడికి ఆర్థిక పరమైన అంశాల్లో అధికారాలు ఇవ్వడం, బోర్డు రాజ్యాంగంలో మార్పులు, బోర్డు నిర్ణయాలను మార్చే అధికారం వంటి అంశాలపై పలు ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, బిల్లు ఆమోదం పొందిన తరువాతే ఇది అమలు కానుంది.

కీలకం కానున్న ఉపాధ్యక్షుడు

గతంలో కంటోన్మెంట్ బోర్డు సభ్యులుగా ఎన్నికయ్యే వారికి బోర్డులో చెప్పుకోతగ్గ అధికారాలు ఉండేవి కాదు. కేవలం బోర్డు సమావేశాల్లో ప్రాతినిధ్యం వహించడం మినహా, బోర్డు సభ్యులకు అధికారికంగా ప్రత్యేక కార్యాలయం కూడా లేదు. అప్పట్లో ఉపాధ్యక్షుడికి సైతం బోర్డు సభ్యులతో పోలిస్తే ప్రత్యేక అధికారాలు ఏమీ లేకపోవడం గమనార్హం. తాజా చట్టం ప్రకారం, పాలనా సౌలభ్యం కోసం ఆర్థిక, విద్య, వైద్యం, సివిల్ ఏరియా వంటి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నారు.

అన్ని కమిటీల్లోనూ ఉపాధ్యక్షుడు కీలకం కానున్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిలియన్ ప్రాంతాలను వేరుచేసి మున్సిపాలిటీల్లో విలీనం చేసే ప్రక్రియ వేగవంతం చేస్తున్నట్లు కేంద్రమంత్రి పార్లమెంట్‌లో ప్రస్తావించడంపై కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షుడు గడ్డం ఏబుల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్, ప్రభుగుప్త, శ్రీనివాస్, ఫాసి, శివకుమార్, గిరి, కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

శ్రావణ మాసం బోనాల పండగ సందర్భంగా చీరలు సార్లు అందించి 24వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): శనివారం నుండి శ్రావణ మాసము ప్రారంభోత్సవం సందర్భంగా నగరంలో 24వ డివిజన్ ముత్యాలమ్మ గుడి వద్ద బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ గుడి భాగస్తులైన కుమ్మరి, రజక కులస్థుల ఆడపడుచులకు సుమారుగా 35 మందికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ దంపతులు కమర్తపు మురళీ – సరిత లు చీరలు, సార్లు అందించి శ్రావణ మాసం, బోనాల పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహమాన్, సెక్రటరీ గోలి రామారావు, వైస్ ప్రెసిడెంట్ వీరన్న, డివిజన్ నాయకులు కోటి, చందు, అస్లామ్, శ్రీనివాస్, షేక్ తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్‌కు తొలి పతకం.. వెయిట్‌లిఫ్టింగ్‌లో రజతం

న్యూఢిల్లీ, జులై 30: బర్మింగ్‌హామ్ వేదికగా జరుగుతున్న కామన్‌వెల్త్ క్రీడల్లో భారతదేశం తొలి పతకం సాధించింది. వెయిట్‌లిఫ్టింగ్‌లో 55 కేజీల విభాగంలో పోటీ పడిన భారత వెయిట్ లిఫ్టర్ సంకేత్ మహాదేవ్ సార్గర్ రజత పతకం సాధించాడు. స్నాచ్ ఈవెంట్‌లో 113 కేజీల ఎత్తి స్పష్టమైన లీడ్ సాధించిన సంకేత్.. క్లీన్ అండ్ జర్క్ విభాగంలో తొలి ప్రయత్నంలోనే 135 కేజీలు ఎత్తి ఆకట్టుకున్నాడు.

అయితే ఆ తర్వాతి రెండు ప్రయత్నాల్లో 139 కేజీలు ఎత్తేందుకు ట్రై చేసి విఫలమయ్యాడు. మూడో ప్రయత్నం సమయంలో అతని భుజానికి గాయమైంది కూడా. అయినా ట్రై చేసిన అతను.. అప్పుడు కూడా 139 కేజీలు ఎత్తడంలో ఫెయిలయ్యాడు.

మొత్తానికి 248 కేజీలతో రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. క్లీన్ అండ్ జర్క్ విభాగంలో మలేషియాకు చెందిన మహమ్మద్ అనిక్ ఏకంగా 142 కేజీలు ఎత్తి తొలిస్థానం కైవసం చేసుకున్నాడు. ఈ ఏడాది కామన్‌వెల్త్ పోటీల్లో భారత్ దక్కించుకున్న తొలి మెడల్ ఇదే కావడం గమనార్హం.

విద్యార్థుల కనీస సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమం తొలిమెట్టు

మహబూబాబాద్, జులై 30 (నేటినిజం ప్రతినిధి): ్ల పెద్ద వంగర మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం(యంఆర్ సి) నందు విద్యార్థుల కనీస సామర్థ్యాలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో తొలిమెట్టు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో తెలుగు, ఆంగ్లము, గణితము, పరిసరాల విజ్ఞానం లకు సంబంధించిన కనీస సామర్థ్యాలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో తొలిమెట్టు అనే ఈ మహత్తరమైన కార్యక్రమం ప్రవేశపెట్టబడింది. ఇందులో భాగంగా ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మూడు రోజుల మండల స్థాయి శిక్షణ మొదటి స్పెల్ ను 30-07-2022 నుండి 02-08-2022 వరకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్స్ డైరెక్టర్ మహంకాళి బుచ్చయ్య పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొంటూప్రతి అంశాన్ని క్షేత్ర స్థాయి వరకు తీసుకొని వెల్లల కృషి చేయాలని కోర్స్ డైరెక్టర్స్, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ అల్లందాసు భిక్షపతి , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ , వెంకన్న , డిఆర్పిలు కవిరాజు, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, రమేష్ లు, టెక్నికల్ పర్సన్ సంతోష్ ,సిఆర్పి లు రంగయ్య, రమాదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాఖలో టైగర్ రొయ్యల ఉత్పత్తి..

అమరావతి, జులై 30: ఆంధ్రప్రదేశ్ లోని విశాఖలో టైగర్ రొయ్యల పెంపకం, బ్రీడింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను రూపొం దిస్తోంది. దీనిద్వారా 2024 నాటికి భారతీయ రొయ్యల పెనాయస్ మోనోడాన్ (టైగర్ రొయ్య) ఆక్వాకల్చర్‌ను తిరిగి తీసుకురావాలని కృతనిశ్చయంతో ముందుకు సాగుతోంది. ఇక్కడ నిర్దిష్ట వ్యాధికారక రహిత (ఎస్‌పీఎఫ్) బ్రీడ్ అభివృద్ధికోసం కోసం అవసరమైన బ్రూడ్‌స్టాక్ మల్టిప్లికేషన్ సెంటర్ (బీఎంసీ)ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు శరవేగంగా జరుగుతున్నాయి. దీనిని విశాఖలోని రుషికొండలో ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ఏపీలోని విశాఖను కేంద్రం ఎంచుకోవడం పట్ల ఆక్వారంగ నిపుణులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ మరియు వాణిజ్య శాఖ సహకారంతో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద.. సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ ఎంపెడా (ఎంపిఈడీఏ) దీనిని పైలట్ ప్రాజెక్ట్‌గా చేపడుతోంది. అండమాన్ నుండి, జువెనైల్ పి. మోనోడాన్‌లను బీఎంసీ-వైజాగ్‌కు తీసుకువస్తారు, అక్కడ వాటిని పెంచి (బ్రూడ్‌స్టాక్) పెద్ద చేస్తారు. వీటిని భారతదేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతి చేయడం, దేశంలో రొయ్యల ఉత్పత్తిని పెంచేందుకు వివిధ రకాల హేచరీలకు ఇవ్వనున్నారు.

ఆహ్వానం

త్యాగరాయ గానసభ సౌజన్యంతో
కలహంసి ఆర్ట్స్ & సత్యతాభారతి ఆధ్వర్యంలో
జన్మదిన సందర్భంగా
జాతీయ కవి, " భారత్ కళారత్న " డా. వడ్డేపల్లి కృష్ణ రచించిన
" మర్యాదరామన్న కథలు " గ్రంథావిష్కరణం
& వడ్డేపల్లి " కలహంసి " ప్రతిభాపురస్కార ప్రదానం
తేది : 31-07-2022, ఆదివారం సా. 6 గం.లకు
వేదిక : కళాసుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ
ముఖ్య అతిథి : డా. వకుళాభరణం కృష్ణ మోహన్ గారు
(తెలంగాణ బి.సి. కమిషన్ ఛైర్మన్)
విశిష్ట అతిథి : బుర్రా వెంకటేశం IAS గారు
(బి.సి. సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి)
గౌరవ అతిథి : ఉప్పల శ్రీనివాస గుప్త గారు
(తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధి సంస్థ ఛైర్మన్)
సభాధ్యక్షులు : కళా జనార్దనమూర్తి గారు
(త్యాగరాయగాన సభల అధ్యక్షులు)
ఆత్మీయ అతిథులు : దాసరి వెంకటరమణ గారు
(కేంద్ర సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత)
బైస దేవదాసు గారు
(" నేటి నిజం " పత్రికాసంపాదకులు)
ప్రతిభా పురస్కారాల గ్రహీతలు
డా. తిరుమల శ్రీనివాసాచార్య గారు
(ప్రసిద్ధ రచయిత, దాశరథి పురస్కార గ్రహీత)
డా. ఎం. చిత్తరంజన్ గారు
(ప్రసిద్ధ లలిత సంగీత దర్శకులు, గాయకులు)
డా. మరింగంటి లక్ష్మణాచార్య గారు
(ప్రముఖ అనువాద రచయిత)
ప్రధాన కార్యక్రమానికి ముందుగా ప్రముఖ కవయిత్రి
శ్రీమతి శిష్ట్లా మాధవి గారి నిర్వహణలో " సంక్షిప్త కవి సమ్మేళనం "
సహృదయులందరూ ఆహ్వానితులే
వనం నరసింహారావు, కలహంసి ఆర్ట్స్ కార్యదర్శి
శ్రీమతి కళాతారద, త్యాగరాయ గానసభల కార్యదర్శి
గంజి సత్యనారాయణ, సత్యతాభారతి స్థాపక అధ్యక్షుడు

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సంపాదించుకున్న వైస్ ప్రిన్సిపాల్ అర్చనకు ఆత్మీయ సత్కారం

కరీంనగర్ , జులై 30: (నేటినిజం ప్రతినిధి): వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ పాఠశాలకు చెందినటువంటి వైస్ ప్రిన్సిపాల్ పండుగ అర్చన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా శనివార కరీంనగర్ ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ లో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికిజాతీయగీతమైన జనగణమన ఒక ప్రతీకాని మరియు ఐక్యమత్యానికి ప్రధాన సూచికనిఅభిప్రాయపడుతూ మహాకవి , మహనీయుడు రవీంద్రనాథ్ ఠాకూర్ రచించిన జనగణమన నేటికి యావత్ భారతదేశంలో అమలులో ఉన్నదని మరియు జాగృతపరుస్తున్నదని వారు గుర్తుచేశారు . వారు చేసిన కృషి ఆ గానంలో తెలుస్తున్నదని మరియు వారు నిర్దేశించినటువంటి విధివిధానాలు నేటికి అన్ని రకాలుగా అమలుపర్చడం జరుగుతున్నదని చెప్పారు . ప్రతి భారతీయుడు ప్రాథమిక విధిగా జనగణమనను పాడాలని మరియు భారతదేశ కీర్తిపతాకానికి వందనం చేయాలని తెలిపారు . జనగణమనలోని అంశాలు భారతదేశ చరిత్రను తెలియజేస్తున్నదని గుర్తుచేశారు . ఇందులోని 5 భాగాలు భారతదేశ ఔనత్యాన్ని ఘనంగా తెలుపుతున్నదని ప్రత్యేకంగా భారతదేశ గొప్పదనం , భారతదేశ ప్రాంతాల నుంచి వర్ణించి చెప్పుతున్నదని చెప్పారు . ప్రతిఒక్కరు ఈ గేయాన్ని ప్రాథమిక విదిగా మర్యాదగా , దేశభక్తితో ఆలపించాలని చెప్పారు . మొట్టమొదటిసారిగా ఈ గేయాన్ని డిసెంబర్ 27 , 1911 లో జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పాడడం జరిగినదని అనంతరం భారతరాజ్యాంగం ద్వారా గుర్తింపు పొంది యావతేశంలో అమలుపర్చే విధంగా కొనసాగుతున్నదని చెప్పారు . భారతీయ పౌరులుగా ప్రతిఒక్కరు గర్వంగా ఉండాలని కోరారు . దాని విశిష్టతతను మరింత ఇనుమడింపచేయడానికై పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్ విధులు నిర్వర్తిస్తూన్న పండుగ అర్చన అత్యంత దేశభక్తితో ధృడ సంకల్పంతో దేశం పట్ల ప్రదర్శించి ప్రత్యేకతనుచాటడంతో పాటు భారతదేశానికి వన్నె తెచ్చినదని ప్రశంసించారు . సుమారు 75 సార్లు ఎటువంటి ఆటకం లేకుండా పాడి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించుకున్నదని హర్షం వక్తం చేస్తూ భవిష్యత్ మరిన్ని విజయాలను సాధించాలని దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు .

పోలీస్ ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్

రాజన్న సిరిసిల్ల, జులై 30 (నేటినిజం ప్రతినిధి): ఆగస్టు 7 న నిర్వహించబోయే ఎస్.ఐ పోస్టుల నియామక పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నియమావళి మేరకు పరీక్షా కేంద్రల నిర్వాహకులతో శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియామక పరీక్ష రీజినల్ కో-ఆర్డినేటర్ విజేయ్ కుమార్ పరీక్షా కేంద్రాల్లో వసతుల గూర్చి, ఛీఫ్ సూపరింటెండెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మరియు అభ్యర్థులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేసారు. జిల్లా ఎస్పీమాట్లాడుతూ. ఆగస్టు 7 వ తేదీన ఎస్.ఐ ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2684 మంది అభ్యర్థులు ప్రిలిమినరీ రాతపరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందుకోసం జిల్లా లో 10 సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలు ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఫర్నీఛర్, గాలి, వెలుతురు, నీటి వసతి ఏర్పాటు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు ఆలస్యం కాకుండా తగు ప్రణాళికతో పరీక్షల్లో సమయ పాలన పాటించాలని సూచించారు. పోలీస్ నోడల్ అధికారి గా అదనపు ఎస్పీ చంద్రయ్య ని నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం బయోమెట్రిక్ హాజరుకు గాను బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య డిఎస్పి లు చంద్రశేఖర్, రవికుమార్, సి.ఐ సర్వర్, ఎస్.ఐ శ్రీనివాస్, కిరణ్ కుమార్ మరియు వివిధ కళాశాల ప్రిన్సిపల్, పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ అధికారులు, పోలీస్ ఐ.టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజుకు మరో అరుదైన గౌరవం

హైదరాబాద్, జులై 30: భరత మాత గర్వించే సాహితీ అభిమాని సమర సేనాని. ఆంబుష్, పట్రోలింగ్, మార్చింగ్, తుపాకుల మధ్య విరామం దొరికినప్పుడల్లా సాహితీ సాగు చేసే కూలి రైతు బిడ్డ . రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూరు గ్రామానికి చెందిన డా. పెరుకు రాజు వేలల్లో కవిత్వం వందల్లో కథలు మరియు అనువాదాలు చేశాడు. ఇంతవరకు 13 సాహితీ సంపుటాలు వెలువరించాడు. ఇంకా పలు సంపుటాలు పురుడు పోసు కొనున్నవి. ఇవన్నీ కూడా ఇంతకు ముందు అన్ని పత్రికల్లో అచ్చయి పాఠకుల ఆదరణ పొందినవే! తెలుగుతో పాటు వివిధ భాషల్లో కవిగా, రచయితగా అనువాదకుడిగా, గేయకుడిగా సాహిత్యనీలో వివిధ భాషల్లో విశేష కృషికి గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ ను ఆసియా వేదిక్ రీసెర్చ్ విశ్వ విద్యాలయం శనివారం తమిళనాడు లోని హుసూరు లో జరిగిన ఇంటర్నేషనల్ అఛీవ్ మెంట్ అవార్డ్స్ ప్రత్యేక కార్యక్రమం లో డా,, పెరుక రాజు కు ప్రదానం చేశారు.

28 మద్రాస్ కు చెందిన డా,, పెరుక రాజు దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అదికారి హోదాలో ఎం ఆర్ సి వెల్లినీగ్డన్లోని నీలగిరి కొండల్లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిష్టాత్మకమైన తన ఈ ద్వితీయ గౌరవ డాక్టరేట్ ను ఆరాటం తో పోరాడే సైనికులకు అంకితం చేశాడు. రాజు తన సుదీర్ఘ సాహితీ ప్రసంగం ఆంగ్లం మరియు తమిళంలో అందరినీ ఆలోచింప జేసింది.

ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ ప్రొఫెసర్ లు, విద్యా వేత్తలు, విద్యార్థులు, యువకులు, పలుసంఘాల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.తి

సీనియర్ అధికారులు, మై గిఫ్ట్ సంస్థ సభ్యులు, యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ మరియు సెంటర్ కమాండెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

2025 నాటికి మిగ్-21 ఫైటర్ ప్లేన్‌లను ఉపసంహరించనున్న భారత్..

న్యూఢిల్లీ, జులై 30: మిగ్ విమానాలు కూలిపోతున్న సంఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్న కారణంగా 2025 నాటికి ఈ యుద్ధ విమానాలను ఉపసంహరించాలని వాయుసేన నిర్ణయించింది. ఇటీవల రాజస్థాన్‌లోని బార్మార్ జిల్లాలో జరిగిని మిగ్ విమాన ప్రమాదం సంఘటనలో ఇద్దరు పైలట్లు మరణించారు. ఈ ప్రమాదంలో మరణించిన పైలట్లు ఇద్దరూ శిక్షణ పొందుతన్న వారే.

రౌండ్స్ కొడుతున్న సమయంలో ఈ ఫైటర్ జెట్ కూలిపోయింది. 1960వ దశకం నుంచి సోవియట్ యూనియన్‌కి చెందిన ఈ విమానాలను మన దేశం దిగుమతి చేసుకుంటోంది. అప్పటికన్నా ఎన్నో అధునాతన రీతుల్లో ఉన్న విమానలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న దృష్ట్యా, దశలవారీగా మిగ్ విమానాలను ఉపసంహరిం చాలని నిర్ణయించింది.

అత్యంత అరుదైన జన్యుపరమైన లోపంతో బాధపడుతున్న వ్యక్తికి విజయవంతంగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేసిన పేస్ హాస్పిటల్స్

హైదరాబాద్, జులై 30: 'అత్యంత అరుదైన జన్యుపరమైన రుగ్మత అలగిల్లీ సిండ్రోమ్. ఒక లక్ష జననాలలో సరాసరిన ఒకరికంటే తక్కువ మందికి మాత్రమే ఇది సంభవిస్తుంది. ఈ అరుదైన స్థితిలో కాలేయం లోపల బైల్ డక్ట్ (పిత్త నాళాలు) కెనాల్ సిస్టమ్ అభివృద్ధి చెందదు. దీనివల్ల కాలేయం మరియు రక్తంలో పిత్తరసం చేరుతుంది.

ఈ కారణంగా కామెర్లు, తీవ్రమైన దురద వస్తాయి. తదనంతర కాలంలో కాలేయం విఫలమూ అవుతుంది. తల్లిదండ్రుల జన్యువులలో ఎవరి జన్యువులలో అయినా రహస్యంగా ఇది ఉంటే అది పిల్లలకు బదిలీ అయ్యే అవకాశం కూడా ఉంది.

చిన్నారుల ఎదుగుదలపై కూడా ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ ఎనిమిది సంవత్సరాల చిన్నారి కేవలం 12కేజీలు మాత్రమే బరువు ఉండటంతో పాటుగా 185 సెంటీమీటర్ల ఎత్తు మాత్రమే ఉన్నాడు. నిజానికి అతని వాస్తవ బరువు 28 కేజీలు ఉండాలి. అందువల్ల ఈ చిన్నారి చాలా బలహీనంగా ఉండటం వల్ల కాలేయ మార్పిడి చేయడం అత్యంత ప్రమాదకరం" అని చీఫ్ హెపటాలజిస్ట్ డాక్టర్ గోవింద్ వర్మ అన్నారు.

"తన కుమారునికి తన కాలేయంలో కొంత భాగం దానమివ్వడానికి అతని తండ్రి ముందుకు వచ్చాడు. ఇది అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స. ఈ చిన్నారి పూర్తి బలహీనంగా ఉండటంతో పాటుగా కాలేయానికి సరఫరా చేసే పోర్టల్ వీన్ మూసుకుపోయింది. అతనికి అత్యంత క్లిష్టమైన పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు అవసరం ఉంది" అని డాక్టర్ ఆర్ ఫణి కృష్ణ, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ అన్నారు.

అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స కావడంతో పాటుగా రోగి చాలా బలహీనంగా ఉన్నప్పటికీ మా ట్రాన్స్‌ప్లాంట్ టీమ్ యొక్క ప్రయత్నాలు, ఐసీయు మరియు నర్సింగ్ బృందం యొక్క అంకిత భావం కారణంగా చిన్నారి ఎలాంటి అవాంతరాలు లేకుండా కోలుకున్నాడు మరియు మూడవ వారంలో అతనిని డిశ్చార్జ్ చేశాము. శస్త్రచికిత్స చేసిన ఆరు వారాల తరువాత అతను మెరుగ్గా కోలుకున్నాడు మరియు అతని జీవితంలో తొలిసారిగా దురద, కామెర్ల బాధ నుంచి ఉపశమనం పొందాడు.

"గత మూడు వారాల కాలంలో అతను ఒక కేజీ బరువు పెరిగాడు. రాబోయే కొద్ది సంవత్సరాలలో అతను తన వయసుకు ఉండాల్సిన ఎత్తు , బరువు పెరగగలడని ఆశిస్తున్నాము" అని డాక్టర్ ధీరజ్ అగర్వాల్, కన్సల్టెంట్ హెపటాలజిస్ట్ అన్నారు.

బార్ల లైసెన్స్‌లకు మొదలైన ఈ-వేళం.. దరఖాస్తుల రూపంలో రాష్ట్ర ఖజానాకు రూ.91 కోట్లు..

అమరావతి, జులై 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడేళ్ల కాలపరిమితి(2022-25)కి బార్ల లైసెన్స్‌ల కోసం ఈ నెల 21న ఆబ్కారీశాఖ కమిషనర్ వివేక్ యాదవ్ నోటిఫికేషన్ జారీ చేశారు. 840 బార్లకు నోటిఫికేషన్ ఇచ్చిన ఆబ్కారీ శాఖ తదుపరి రెండు బార్లను తగ్గించి 838 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించింది. కాగా దరఖాస్తులు చేసుకునేందుకు 27వ తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించగా 1670 మంది బార్ల లైసెన్స్‌ల కోసం పేర్లు నమోదు చేసుకున్నారు. వీరికి దరఖాస్తు రుసుము చెల్లించేందుకు గురువారం సాయంత్రం వరకు అవకాశం ఇవ్వగా 1158 మంది మాత్రమే చెల్లించారు. తద్వారా దరఖాస్తు ఫీజు రూపంలో ఆబ్కారీ శాఖకు రూ.91 కోట్లు వచ్చాయి.

ఈ రోజు రేపు (శని-ఆదివారాల్లో) ఈ-వేలం విధానంలో బార్లకు లైసెన్స్‌లు మంజూరు చేస్తారు. ఈ రోజు (శనివారం) శ్రీకాకుళం, మన్యం పార్వతీపురం, విశాఖపట్టణం, అనకాపల్లి, విజయనగరం, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఈ-వేలం నిర్వహిస్తారు. రేపు (ఆదివారం) కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్‌టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు నిర్వహించనున్నారు.

రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసి అభినందించిన జయప్రద

న్యూఢిల్లీ, జులై 30: రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసి అభినందించారు మాజీ రాజ్యసభ సభ్యురాలు..నటి జయప్రద. ద్రౌపతి ముర్ము పదవీకాలం జయప్రదం కావాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..రాష్ట్రపతిగా మన దేశపు అత్యున్నత పీఠం అధిష్టించిన ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసి అభినందించానని తెలిపారు జయప్రద. కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్రపతి భవన్ లో ప్రథమ మహిళను కలిశారు. ఈ మేరకు ఈ ఫొటోలు వైరల్ గా మారాయి.

మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్థాలు: ట్రాఫిక్ ఏసీపీ

- మద్యం తాగి వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ స్పష్టం చేశారు

ఖమ్మం, జులై 30: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన మద్యం మత్తులో రోడ్లపై వాహనాలు నడుపుతున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కమాండ్ కంట్రోల్ లోని ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్లో శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేశారు. ఏసీపీ మాట్లాడుతూ ..మద్యం మత్తు కుటుంబాన్ని చిత్తు చేస్తుందని, మత్తులో నిర్లక్ష్యంగా, అతివేగంగా నడుపుతూ... రోడ్డు పక్కన ఉన్న డివైడర్లను ఎక్కించడం, బారికేడ్లుగా ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలను, విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టడం. ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీ కొట్టి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలతో తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చుతున్నారని అన్నారు. తమతో పాటు ఇతరుల జీవితాలను కూడా పణంగా పెడుతున్నారని, ఏటా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం డ్రంకెన్ డ్రైవ్ వల్లే జరుగుతున్నట్లు ట్రాఫిక్ పోలీసుల అధ్యయనంలో వెల్లడైందన్నారు.

మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడితే భవిష్యత్తులో చాలా కష్టాలొస్తాయని అన్నారు. కోర్టులో ప్రతి కేసూ నమోదవుతుంది.జైలుకు వెళ్తే ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు, యువకులకు ఉద్యోగావకాశాలప్పుడు ఈ కేసులు ప్రతిబంధకాలవుతాయని గుర్తించాలన్నారు. విదేశాలకు వెళ్లేందుకు వీలుండదని

నగర పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డుతున్నారని తెలిపారు.

కార్యక్రమంలో సిఐలు అంజలి, ఆశోక్ కుమార్ పాల్గొన్నారు.

మర్రిగడ్డ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం కార్యవర్గం..

రాజన్న సిరిసిల్ల, జులై 30 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడిగా ఇందూరి హరిబాబు ఎన్నికయ్యారు. మర్రిగడ్డ గ్రామంలో శనివారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడిగా హరిబాబు.

ప్రధాన కార్యదర్శి గా సంకోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఇందూరి శ్రీ మధు ఆర్ట్స్., కోశాధికారిగా సంకోజు ఆంజనేయులు ,గౌరవ అధ్యక్షులు గా సంకోజి రాజయ్య సలహాదారులు గా ఇందూరి వాసరయ్య, గోగులకొండ కృప చారిప్రచార కర్త గా సంకోజి హరీష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించి సన్మానించారు.

నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న దుకాణాలలో జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

- దుకాణాదారులు వస్త్ర సంచులను ప్రోత్సహించాలి...కమిషనర్ గుండె బాబు.

మహబూబాబాద్, జులై 30 (నేటినిజం ప్రతినిధి): ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని కమిషనర్ గుండె బాబు అన్నారు. శుక్రవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో 15 కేజీల ప్లాస్టిక్ జప్తు చేసుకున్నారు వారికి వేయి రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జులై ఒకటో తారీకు నుండి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తులపై కేంద్రం నిషేధించిన విషయం తెలిసిందే భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు గ్లాసులు ప్లేట్లు. ఇయర్ బర్డ్స్. వాడిన నిలువచేసిన దిగుమతి చేసుకున్న.పంపిణీ చేసిన రూపాయలు వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాలు విధించి వారి షాపు లైసెన్సులు రద్దు చేయబడతాయని అన్నారు. ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని. ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. చేసు కొనని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణ యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో . హెల్త్ అసిస్టెంట్ రాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B